Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 70 పేజీలు 8 వెల : 5 ఆదివారం 31 ఆగస్టు 2025




## ప్రజలకు అనుగుణంగా పాలన: నారాయణ



నెల్లూరు: ప్రజల అవసరాలు తెలుసుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగడమే ప్రజాపాలన అని ఏపీ పురపాలకశాఖ మంత్రి నారాయణ అన్నారు. కూటమి ప్రభుత్వం అదే చేస్తోందని అన్నారు. వైకాపా ప్రభుత్వం మాపై కక్షతో అనేక పనులు నిలిపివేసిందని నారాయణ అన్నారు. నెల్లూరులో పర్యటించిన ఆయన.. 15వ డివిజన్ రౌండ్ తూము వద్ద రోడ్డు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రజలకు ఏం కావాలో తెలుసుకొని పనిచేయడమే సుపరిపాలన అన్నారు. నెల్లూరులో 6 వాటర్ ఎ÷-లాంట్ల ద్వారా ఇంటింటికీ తాగునీరు అందిస్తామని చెప్పారు. జిల్లాలో మరికొన్ని బ్రిడ్జిల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైల్వే ట్రాక్‌ల వద్ద అండర్‌పాస్ బ్రిడ్జల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. డ్రెయిన్ల పనులు 10 నెలల్లో పూర్తి చేస్తామని చెప్పారు.



## తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల సదస్సు

### సెప్టెంబరు 14, 15 తేదీల్లో నిర్వహణ: స్పీకర్

అనకాపల్లి: తిరుపతిలో మహిళా ఎమ్మెల్యేల కోసం ప్రత్యేకంగా ఓ సమవేశాన్ని ఏర్పాటుచేస్తున్నామని, సెప్టెంబరు 14, 15 తేదీల్లో మహిళా ఎమ్మెల్యేలకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు- చేస్తున్నట్టు- ఏపీ శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఈ మేరకు అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో మీడియాకు విడుదల చేసిన వీడియోలో ఈ వివరాలు వెల్లడించారు. దేశంలోని అన్ని రాష్ట్రాల పరిధిలో ఉన్న వివిధ పార్టీలకు చెందిన సుమారు 300 మంది మహిళా ఎమ్మెల్యేలు సదస్సుకు హాజరు కానున్నట్టు- చెప్పారు. ఈ కార్యక్రమానికి తొలిరోజు సీఎం చంద్రబాబు, లోక్‌సభ స్పీకర్ హాజరవుతారని, ముగింపు రోజున గవర్నర్ హాజరుకానున్నారని ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

## ఆసియా కప్ క్రికెట్ మేనేజర్‌గా ప్రశాంత్

### అభినందించిన డిప్యూటి సిఎం పవన్



విశాఖపట్నం: దుబాయ్, అబుదాబిలో సెప్టెంబరు 9 నుంచి ప్రారంభమయ్యే ఆసియా కప్ టీ-20 క్రికెట్ పోటీలకు టీమిండియా మేనేజర్‌గా నియమితులైన పీవీఆర్ ప్రశాంత్‌ను ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. భీమవరం జనసేన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మన్ పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) కుమారుడైన ప్రశాంత్.. విశాఖ పర్యటనలో ఉన్న పవన్‌ను కలిశారు. తెలుగు వ్యక్తికి ఇలాంటి అరుదైన గౌరవం దక్కడం పట్ల డిప్యూటీ- సీఎం ఆనందం వ్యక్తం చేశారు. ఇది మనకు గర్వకారణమని అన్నారు. భవిష్యత్‌లో ప్రశాంత్ మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆంధ్ర క్రికెట్ సంఘం (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా పని చేసిన ప్రశాంత్.. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు. గతంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా నుంచి క్రికెట్‌కు ప్రాతినిధ్యం వహించారు.

## రుషికొండలో పవన్, నాదెండ్ల కొత్త డ్రామా: అమర్నాథ్



విశాఖ: రుషికొండ భవనాలను వాడుకునేందుకు కూటమి నేతలు పోటీపడుతున్నారని ఆరోపించారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్. ప్రభుత్వం జారీ చేసిన జీవోలో రుషికొండ వైఎస్ జగన్ ప్యాలెస్ అని ఎందుకు ఇవ్వలేదు అంటూ ప్రశ్నించారు. రుషికొండలో పవన్ డ్రామా చేశారు అంటూ ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్‌పై తీవ్ర విమర్శలు చేశారు.మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ విశాఖలో మీడియాతో మాట్లాడుతూ..'ప్రజా సమస్యలు పట్టించుకోకుండా కూటమి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తోంది. రుషికొండలో పవన్ డ్రామా చేశారు. సమస్యల నుంచి ప్రజల దృష్టి మళ్లించడం కోసం వైఎస్ జగన్‌పై విమర్శలు చేస్తున్నారు. కూటమి నేతలకు రుషికొండ పర్యాటక ప్రాంతంగా మారింది. చంద్రబాబు హైదరాబాద్‌లో 200 కోట్ల రూపాయలతో పెద్ద భవనం కడతే అది పూరి గుడిసె.. అమరావతిలో ఐదు ఎకరాల్లో చంద్రబాబు రాజభవనం కడితే అది స్కీమ్ ఇల్లు. వైఎస్ జగన్ ఇల్లు కట్టుకుంటే అవి మాత్రం ప్యాలెస్. రుషికొండ భవనాలు ఎవరు వాడుకోవాలనే దాని మీద చంద్రబాబు, పవన్, లోకేష్ మధ్య పోటీ నెలకొంది. అందుకే రుషికొండ భవనాలు దగ్గర సెల్ఫీలు తీసుకుంటున్నారు. రుషికొండ భవనం సీలింగ్ కట్ చేశారు.




# రాయలసీమను రతనాల సీమగా మారుస్తా

### ప్రతి చెరువును నీటితో నింపే ప్రయత్నం చేస్తా

### అభివృద్ధిని అడ్డుకుంటున్న వైకాపాకు అడ్డుకట్ట వేస్తాం

### పరమసముద్రం సభలో చంద్రబాబునాయుడు

కుప్పం:రాయలసీమను రతనాలసీమగా చేసే బాధ్యత తనదని ముందే చెప్పానని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లో 110 చెరువులకు నీళ్లిచ్చే అవకాశం ఉంది. కుప్పంలో 520 చెరువులు ఉన్నాయి. గొలుసుకట్టు- చెరువులు ఉన్నాయి. చెక్‌డ్యామ్‌ల ద్వారా నీళ్లిచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలను 730 కిలోమీటర్లు తీసుకొచ్చిన ఘనత తెదేపాది. ముఠా రాజకీయాలు లేకుండా చేసిన పార్టీ తెదేపా. హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 వల్ల 6 లక్షల ఎకరాలకు సాగునీరు వస్తుంది. 33 లక్షల మందికి తాగునీరు అందుబాటు-లో ఉంటు-ంది. పరిశ్రమలకు కూడా నీళ్లొస్తాయి. ఇప్పుడు కుప్పానికి నీళ్లొచ్చాయి. రాబోయే ఏడాదికి హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లిచ్చే బాధ్యత నాది. రాష్ట్రంలో ప్రతి ఎకరాకు నీళ్లివ్వగలిగితే నా జన్మ సార్థకమవుతుందన్నారు. 2014-2019 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టు కోసం రూ.12,500 కోట్లు- ఖర్చు పెట్టినట్లు చెప్పారు. కానీ, వైకాపా పాలనలో కేవలం రూ.2 వేల కోట్లు- ఖర్చుపెట్టారని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో పర్యటించిన ఆయన.. పరమసముద్రం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చారు. అనంతరం ఏర్పాటు- చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. గేట్లతో సెట్టింగ్‌లు వేసి నీళ్లు కూడా బయటి నుంచి తీసుకొచ్చి నాటకాలాడిన ఘటనలు చూశాం. విమానం ఎక్కేలోపే నీళ్లన్నీ ఇంకిపోయిన పరిస్థితులు చూశాం. అసత్యాలు చెప్పడంలో వైకాపా దిట్ట. అసాధ్యాలను సుసాధ్యం చేయడం ఎన్డీయే లక్ష్యం అన్నారు. నీళ్లు వచ్చేసరికి వైకాపా నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ప్రతి చెరువుకు నీళ్లిచ్చే బాధ్యత నాది. మల్యాలలో ప్రారంభించి కుప్పం పరమసముద్రానికి నీళ్లు తీసుకొచ్చాం. 27 లిఫ్ట్ ఇరిగేషన్లు పెట్టి ఎక్కడికక్కడ నీళ్లు తరలిస్తున్నాం.

కుప్పానికి రెండేళ్ల కంటే ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. గతంలో రాయలసీమలో కరవు వస్తే.. పశువుల కోసం రైలులో నీళ్లు తెప్పించి కాపాడుకున్నాం. నేను ఏ పని చేయాలన్నా వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళ్తా. పవిత్రమైన సంకల్పం ఉంటే ఏ పనైనా జయప్రదమవుతుందన్నారు. పోలవరం-బనకచర్ల పూర్తయి వంశధార నుంచి పెన్నానది వరకు అనుసంధానం చేయగలిగితే కరవనేదే ఉండదన్నారు.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ ఆందోళన

### కమిషనర్‌కు వినతి పత్రం సమర్పణ

### సచివాలయం ముందు ఆకస్మిక ధర్నా

కెటిఆర్, హరీష్ తదితరులను అదుపులోకి తీసుకున్న పోలీసులు



2లో..


"ఏ రాష్ట్రాల్లోనూ యూరియా సమస్య లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే.. తెలంగాణలో కొరత ఏర్పడిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా పంపిణీ చేసినట్లు వివరించారు. భాజపా, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకుంటున్నారని దుయ్యబట్టారు. యూరియా పంపిణీ చేతకాకపోతే తప్పుకోవాలన్నారు.




ఆయన ఆశయాలు కొనసాగించేందుకు కృషి

సురవరం సంస్మరణ సభలో సిఎం రేవంత్ రెడ్డి

# పేదల కోసం తపించిన మహానేత సురవరం





2లో..

## తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని తీర్మానం

సెప్టెంబర్‌లోగా స్థానిక ఎన్నికల నిర్వహణకు అంగీకారం

ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అజారుద్దీనల పేర్లు సిఫార్సు



2లో..

## ప్రారంభమయిన తెలంగాణ అసెంబ్లీ

దివంగత ఎమ్మెల్యే గోపీనాథ్‌కు అసెంబ్లీ సంతాపం

మాగంటి గోపీనాథ్మాస్ లీడర్ అంటూ రేవంత్ నివాళి

మండలిలో దివంతగత సభ్యులకు సంతాప తీర్మానం

ఉభయ సభలు సోమవారానికి వాయిదా

# గోదావరికి పోటెత్తిన వరద

నీట మునిగిన బాసర వీధులు



ఆదిలాబాద్:నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు- లాడ్జ్‌లు, సత్రాలన్నీ నీట మునిగాయి. దీంతో సరుకులు మొత్తం నీటిలో కొట్టుకు పోయాయని దుకాణదారులు విలపించారు. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీ-చర్లు చిక్కుకున్నారు. వరద చుట్టు-ముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

## యూరియా కొరతపై బిఆర్ఎస్ డ్రామాలు

హైదరాబాద్: రాష్ట్రంలో యూరియా కొరత ఉందంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ చేసిన ఆందోళనపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఫైర్ అయ్యారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వం కారణమని మీకు తెలియదా అంటూ ప్రశ్నించారు. కేంద్రం వల్ల యూరియా కొరత ఉంటే మాపై విమర్శలు చేస్తారా అని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కావాలని చేస్తున్న డ్రామాగా ఆయన అభివర్ణించారు. రేవంత్ సర్కార్‌ను బద్నాం చేసేందుకే బీఆర్ఎస్ దిగజారుడు రాజకీయం చేస్తోందని విమర్శించారు. యూరియా స్లపైలో నిర్లక్ష్యంపై కేంద్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ ఎందుకు ప్రశ్నించడం లేదన్నారు. యూరియాపై బీఆర్ఎస్ నేతలది కపట నాటకమని.. బీఆర్ఎస్ నాటకాలను రైతులు నమ్మరని అన్నారు. అనవసరంగా రైతులను రెచ్చగొడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో యూరియా సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారంబీఆర్ఎస్ నేతలు ఆందోళనకు దిగారు. ముందుగా వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం ముందు ఆందోళనకు దిగిన బీఆర్ఎస్ నేతలు.. యూరియా సమస్యను పరిష్కరించాలని వ్యవసాయ శాఖ కమిషనర్‌కు వినతిపత్రం ఇచ్చారు. అనంతరం తెలంగాణ సచివాలయం ముందు బైఠాయించి ఆందోళన చేశారు. ఈ ధర్నాలో హరీష్ రావు, కేటీ-ఆర్, తదితరులు పాల్గొన్నారు. బీఆర్ఎస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బీఆర్ఎస్ ఆందోళనతో సచివాలయం దగ్గర కాసేపు ఉద్రిక్తత నెలకొంది. దీనిపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి అనుకూలంగా బిఆర్ఎస్ కావాలనే ఆందోళన చేస్తోందన్నారు. ఎరువులు సరఫరా చేయని కేంద్రాన్ని నిలదీయకుండా గతంలో తాము అంతా గొప్పలు చేశామని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు.

## ప్రజా సమస్యల కోసం నిరంతర పోరాటం




హైదరాబాద్: కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ- సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు. రవీంద్రభారతిలో దివంగత సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు- చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు. దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు- బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు- వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు- పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తాను ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు- టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు- చెప్పారు. కమ్యూనిజం ఎప్పుడూ సజీవంగా ఉంటుందన్నారు. సురవరం నిబద్ధతతో రాజకీయాలు నడిపారన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు.

## తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం

హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేయాలని నిర్ణయించింది. పంచాయతీ రాజ్ చట్టం2018 సవరణకు ఆమోదం తెలిపిన కేబినెట్.. రిజర్వేషన్ల పరిమితిపై గత ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్ స్థానంలో ఈ అసెంబ్లీలో ప్రత్యేక బిల్లు ప్రవేశ పెట్టాలని నిర్ణయించింది. అసెంబ్లీ తర్వాత ప్రత్యేక జీవో తెచ్చి కులగణన ఆధారంగా తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చూస్తోంది. మొత్తానికి స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయనే దానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెర దింపింది. తాజాగా స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో శనివారం భేటీ- అయిన తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు చేసింది. స్థానిక ఎన్నికల రిజర్వేషన్లలో పరిమితి ఎత్తివేయాలని కూడా కేబినెట్ నిర్ణయించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం పేర్లను గవర్నర్‌కు క్యాబినెట్ సిఫార్సు చేసింది. అసెంబ్లీ కమిటీ- హాలులో జరిగిన ఈ మంత్రివర్గ సమావేశంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంతోపాటు-, ఇటీ-వలి వర్షాలు, వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకోవడంపైనా చర్చించారు. పంటలు, రోడ్లు, ఇతర నష్టాలపై కేంద్ర ఆర్థికశాఖ సాయం కోరుతూ తీర్మానం చేశారు. కేబినేట్ వివరాలను మంత్రి పొంగులేటి మీడియాకు వివరించారు. మరోవైపు సెప్టెంబర్ 30లోగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే హైకోర్టు స్పష్టం చేసిన నేపథ్యంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా క్యేబినెట్ నిర్ణయం తీసుకుందని అన్నారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్‌లోగా జరపాలని కోర్టు ఆదేశించింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 50 శాతానికి మించకూడదని గత ప్రభుత్వం 2018 ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. దీనిపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ చేసి గవర్నర్ కు పంపింది. ప్రస్తుతం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్రపతి దగ్గర పెండింగ్ లో ఉందన్నారు. ముస్లిం కోటా పేరుతో బీజేపీ బిల్లును అడ్డుకుంటోంది. రాష్ట్రపతి ఆమోదం తెలపకుండా ప్రధాని మోదీ సర్కార్ అడ్డుకుంటోంది. కేంద్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా 42 శాతం రిజర్వేషన్లకు ఆమోదం తెలపాలని ఢిల్లీలో నిరసన కూడా తెలిపినట్లు వెల్లడంచారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ లుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను సిఫారసు చేస్తూ తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోటా ఎమ్మెల్సీల పేర్లను సిఫారసు చేసింది. అయితే కోదండరాం పేరుతో పాటు- ఈ సారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, కుర్ర సత్యనారాయణ 2024 ఆగస్టులో సుప్రీంకోర్టులో సివిల్ అప్లికేషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్ ను విచారించిన సుప్రీం కోర్టు.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంలో ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీ ఖాన్ కేసు విషయంలో 2025 ఆగస్టు 13 న స్టే విధించింది. 2024 ఆగస్టు 14న తాము ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల తర్వాత జరిగిన పరిణామాలు ఆ ఉత్తర్వులకు వ్యతిరేకంగా ఉంటే ఎమ్మెల్సీల నియామకాన్ని రద్దు చేస్తామని వ్యాఖ్యానించింది.

# యూరియా కొరతపై బిఆర్ఎస్ ఆందోళన



హైదరాబాద్:రైతు సమస్యలు, పంట నష్టం, యూరియా కొరతపై వ్యవసాయ శాఖ కమిషనర్‌కు భారత రాష్ట్ర సమితి నేతలు వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. అన్నదాతల సమస్యలను పరిష్కరించాలని బైఠాయించారు. దీంతో కేటీఆర్, హరీశ్‌రావు, నిరంజన్‌రెడ్డితో పాటు పార్టీ ఎమ్మెల్సీలు, నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అంతకుముందు హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలోనూ యూరియా సమస్య లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం వల్లే.. తెలంగాణలో కొరత ఏర్పడిందని చెప్పారు. గత ప్రభుత్వంలో కరోనా సమయంలోనూ ఇబ్బంది లేకుండా పంపిణీ చేసినట్లు- వివరించారు. భాజపా, కాంగ్రెస్ ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకుంటున్నారని దుయ్యబట్టారు. యూరియా పంపిణీ చేతకాకపోతే తప్పుకోవాలన్నారు. తాము రాజకీయాల కోసం రాలేదని.. రైతుల కోసం వచ్చినట్లు- పేర్కొన్నారు. యూరియా కోసం వెళ్తే రైతులపై దాడి చేస్తున్నారని నిరంజన్‌రెడ్డి విమర్శించారు. కొరత సమస్యపై ఒక్కరోజైనా సమీక్ష చేశారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అన్నదాతలకు కష్టాలు మొదలైన సంగతి తెలిసిందే. నాటి నుంచి నేటి వరకు రైతులకు అండగా నిలుస్తూ.. వారి పక్షాన బీఆర్ఎస్ నేతలు పోరాడుతూనే ఉన్నారు. గత కొద్ది రోజుల నుంచి యూరియా కొరతపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతుల కష్టాలపై బీఆర్ఎస్ నేతలు స్పందిస్తూనే ఉన్నారు. ఇవాళ కూడా వ్యవసాయ శాఖ కమిషనర్‌కు యూరియా కొరతను తక్షణమే తీర్చాలంటూ రైతుల తరపున బీఆర్ఎస్ నేతలు వినతిపత్రం సమర్పించామని అన్నారు.

ఆ తర్వాత ఎమ్మెల్యే హరీశ్‌రావు నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ సచివాలయాన్ని ముట్టడించారు. సచివాలయం ప్రధాన గేటు- వద్ద బైఠాయించారు. యూరియా కొరత తీర్చాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో సచివాలయం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు- చేశారు. యూరియా సంక్షోభానికి కారణం కాంగ్రెస్ పార్టీ అంటూ నినాదాలు చేశారు. పండగపూట కూడా రైతన్నలను రోడ్లపై నిలబెట్టింది ఈ ప్రభుత్వం అని ధ్వజమెత్తారు. గణపతి బప్పా మోరియా - కావాలయ్యా యూరియా అంటూ నినదించారు. రైతన్నలకు ఎరువులు సరఫరా చేయలేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే దిగిపోవాలని నినాదాలు చేశారు. రైతన్నలకు యూరియా వెంటనే సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ దోషం - రైతన్నకు మోసం అంటూ నినాదాలు చేశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# ప్రారభమయిన తెలంగాణ అసెంబ్లీ

హైదరాబాద్: తెలంగాణ శాసనసభ, మండలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. నాలుగైదు రోజుల పాటు ఈ సమావేశాలు నిర్వహించే అవకాశాలున్నాయి. నూతనంగా ఎన్నికై-శాసనమండలి సభ్యులను మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి సభకు పరిచయం చేశారు. అలాగే ఇటీవల మృతిచెందిన మండలి మాజీ సభ్యులు మాగం రంగారెడ్డి, రత్‌ఆకర్‌లకు సభ నివాళి అర్పించిన అనంతరం సోమవారానికి వాయిదే పడింది. అసెంబ్లీలో మరోవైపు ఇటీవల మృతి చెందిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతికి సబ సంతాపం ప్రకటించింది. గోపీనాథ్ మృతిపట్ల సీఎం రేవంత్‌రెడ్డి శాసనసభలో సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. విద్యార్థి రాజకీయాల్లో గోపీనాథ్ చురుగ్గా ఉండేవారని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి గుర్తు చేసుకున్నారు. 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా పని చేశారని, ఎన్టీఆర్‌కు విశ్వాసపాత్రుడిగా గోపీనాథ్‌కు సత్సంబంధాలు ఉండేవన్నారు. విద్యార్థి నేతగా , ప్రజాప్రతినిధిగా, సినీ నిర్మాతగా రాణించారని చెప్పారు. గోపీనాథ్



తనకు మంచి మిత్రుడని, సన్నిహితుడని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్ తనకు చిన్ననాటి నుంచే మిత్రుడని పేర్కొన్నారు. ఆయన మృతి తనను వ్యక్తిగతంగా తీవ్రంగా కలిచివేసిందని గోపీనాథ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సంతాప తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంగా సీఎం రేవంత్ మాగంటి గోపీనాథ్ జీవన ప్రయాణాన్ని గుర్తు చేసుకున్నారు. రాజకీయంగా పార్టీలు వేరైనా.. వ్యక్తిగతంగా నాకు మంచి మిత్రుడని తెలిపారు. ఆయన విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా ఉన్నారని అన్నారు. 1983లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీలో ఆయన తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారని.. 1985 నుండి 1992 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తెలుగు యువత అధ్యక్షుడిగా సేవలందించారని తెలిపారు. 1987-88 లో హైదరాబాద్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ- డైరెక్టర్‌గా 1988-93లో జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా విశేష కృషి చేశారు. గోపీ ఎన్టీఆర్‌కు గొప్ప భక్తుడు. సినీరంగంలోనూ నిర్మాతగా రాణించారు. వరసగా మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్ని-కై- ఘనత సాధించిన వారిలో మాగంటి గోపీనాథ్ ఒకరని అసెంబ్లీలో సీఎం రేవంత్ తెలియజేశారు. చూడటానికి ఆయన క్లాస్ గా కనిపించినా జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయన మాస్ లీడర్ అని అన్నారు. గోపీనాథ్ అకాల మరణం వారి కుటుంబానికి తీరని శోకాన్ని మిగిల్చిందని.. ఆయన ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు- పేర్కొన్నారు. మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లు మాట్లాడుతూ గోపీనాథ్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. గోపీనాథ్‌తో తనకు చిరకాల మిత్రుత్వం ఉందని శ్రీధర్ బాబు అన్నారు. తరవాత కెటిఆర్, ఇతర సభ్యులుఉమాట్లాడుతూ గోపీనాథ్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సభ సోమవారానికి వాయిదా పడింది.

# ప్రకృతి విధ్వంసానికి పరాకాష్ట !

ప్రకృతి విధ్వంసంపై ప్రజల్లో చైతన్యం కానరావడం లేదు. మన చేజేతులా ప్రకృతిని నాశనం చేస్తున్నాం. ఫలితం అనుభవిస్తున్నాం. మనం జీవించి ఉండగానే ఎన్నో విపత్తులను చూస్తున్నాం. ఎక్కడిక్కడ చెరువుల విధ్వంసం, ఆక్రమణలతో ఇప్పుడు ఇళ్లలోకి వరదనీరు వచ్చి చేరుతోంది.ఎందుకిలా జరిగిందో, జరుగుతుందో ఆలోచించడం లేదు. ఇల్లూవాకిలీ, పొలంగట్రా నీట మునిగాక ప్రభుత్వాలను నిందిస్తూ సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నాం. ప్రతి గ్రామంలో వందల ఏళ్ల క్రిం ఉన్న చెరువులను గుట్టలను, వాగులను వంకలను మాయం చేస్తున్నాం. మనకు లాభం జరిగిందా లేదా అన్న కోణంలోనే ఆలోచన చేస్తున్నాం. అదుకే ప్రకృతి ప్రకోపించి మన ఇళ్లనే మనముందే ముంచేస్తోంది. అందుకు తాజా వర్షాలే నిదర్శనం. చెరువుఉల, వంకలు, వాగులు అలాగే ఉండివుంటే వచ్చిన నీరు వచ్చినట్లు మళ్లీ పోయేది. దానికి దారిలేకుండా చేసిన పాపానికి మనం ఫలితం అనుభవించాల్సిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ఉత్తరాది రాష్ట్రాలు జలప్రళయంతో విలవిల్లాడుతున్నాయి. నిజామాబాద్, మెదక్, కామారెడ్డి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల్లో వరదలకు ప్రకృతి విధ్వంసం కారణమని గుర్తించాలి. ఇకపోతే క్లౌడ్ బరస్ట్‌తో కుంభవృష్టి కురుస్తోంది.ఉత్తరాదిలోని ఉత్తరాఖండ్ లోని రుదప్రయాగ్, చమోలీ జిల్లాల్లో కుంభవృష్టి అనేక గ్రామాలను ముంచెత్తుతోంది. ఉత్తరాఖండ్‌లో తాజాగా మరోసారి క్లౌడ్‌బర్స్ సభవించింది. అనేక చోట్ల ఇళ్లుకూలి అనేకమంది ప్రాణాలు కోల్పోయారు. హిమాచల్‌ప్రదేశ్, జమ్మూకశ్మీర్ రాష్ట్రాల్లో అనేక జిల్లాలకు సంబంధాలు తెగిపోయాయి. జమ్మూకశ్మీర్‌లో ఇప్పటివరకు 40 మంది ప్రాణాలు కోల్పోయారు. శ్రీనగర్, అనంత్‌నాగ్‌ల్లో నదులు ప్రమాదస్థాయిని మించి ఉప్పొంగడంతో, గండ్లుపడి లోతట్టు



ప్రాంతాలు జలమయమయ్యాయి. పంజాబ్‌లో గ్రామాలన్నీ జలదిగ్బం ధంలో చిక్కుకున్నాయి. వ్యవసాయ భూములు అదృశ్యమయ్యాయి. దేశ రాజధాని ఢిల్లీలో కూడా భారీ వర్షపాతం నమోదైంది. యమునా నది ఉప్పొంగి ప్రవహిస్తోంది. నైరుతి పవనాల ప్రభావం తీవ్రంగా ఉంటోంది. ఈ ఆగస్టులో ఎప్పుడూ లేనంతగా క్లౌడ్ బరస్ట్ కారణంగా భారీ వర్షాలు ప్రారంభమయ్యాయి. హిమాలయ పర్వత వాలు ప్రాంతాలు ఒరిగిపోయాయి. మైదానప్రాంతాల్లో గట్లు దెబ్బతిన్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పంటపొలాలు నీట మునిగాయి. రైతన్నలు పూర్తిగా రోడ్డున పడ్డారు. తక్కువ సమయాల్లో ఎడతెరిపిలేని కుంభవృష్టి స్థానిక నేలకోతను పెంచుతుంది. కొండచరియలు విరిగిపడి సమీప నివాసాలను ధ్వంసం చేస్తున్నాయి. ఊళ్లకు ఊళ్లే కొట్టుకు పోతున్నాయి. పదుల సంఖ్యలో జనం మృత్యువాత పడుతున్నారు. ఒఇలా ఎందుకు జరుగుతుందో ప్రజలు ఆలోచించాలి. ప్రభుత్వాలు చర్చించాలి. కార్యాచరణకు దిగాలి. ప్రకృతి వైపరీత్యాల నుంచి అనుభవాలు నేర్చుకోవడం లేదు. మనం చేస్తున్న విధ్వంసం గురించి మాట్లాడకుండా, వాటిని విస్మరించి ప్రకృతి విపత్తును అసాధారణమైనదిగా చర్చిస్తున్నాం. కొండచరియలు విరిగి పడడానికి కూడా మనం చెట్లను తొలగించడం, బండలను పగుల గొట్టడం అని తెలుసుకోవడం లేదు. దేశంలోని 16 రాష్ట్రాలు, హిమాలయ రీజియన్ లోని రెండు కేంద్ర పాలిత ప్రాంతాలు, ఈశాన్యంలోని హిమాలయ పర్వత దిగువ భాగాలు, పశ్చిమ కనుమలు ఇవన్నీ కొండచరియలు విరిగిపడే ప్రాంతాలుగా జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా అధ్యయనంలో గుర్తించింది.

రోడ్లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు, ఎలాంటి ప్రణాళిక లేకుండా సాగించే కొండ క్వారీ పనుల కారణంగా కొండచరియలు విరిగిపడడానికి కారణమవుతున్నాయని హెచ్చరించింది. హిమాలయ పర్వత ప్రాంతాల్లో ఇష్టం వచ్చినట్లుగా చెట్లను కూల్చివేశారు. దీంతో కొండలపై ఉన్న సారవంతమైన మట్టి వర్షాలకు కొట్టుకుపోయి, కొండచరియలు విరిగిపడుతున్నాయి. దీంతోపాటు- పంట పొలాల్లోకి, ఇళ్లలోకి బురద ప్రవాహంలా వచ్చిచేరుతోంది. ఎన్నో ప్రాణాలు జలసమాధి అవుతున్నాయి. ఇవన్నీ స్వయం కృతాపరాధాలే. పర్యావరణ సున్నితమైన హిమాలయ రాష్ట్రాల్లో కొండవాలు ప్రాంతాలు అత్యంత బలహీనమైనవని, వాటిని తిరిగి పొందలేమని పర్యావరణ శాస్త్రవేత్తలు ఎన్ని హెచ్చరికలు చేసినా పెడచెవిన పెడుతున్నాం. ప్రజలు, ప్రభుత్వం చేస్తున్న విధ్వంసంగా దీనిని గుర్తించాలి. ప్రభుత్వాలు ఈ విధ్వంసాన్ని అడ్డుకోవడం లేదు. అలాగని ప్రజలు కూడా తమ వైఖరి మార్చుకోవడం లేదు. అంతెందుకు మనదగ్గర పోడు వ్యవసాయంతో అడవులను నరికివేస్తున్నాం. దీనిని అడ్డుకుని అడవులను పెంచాల్సిన బాధ్యతలను విస్మరించి, పోడు రైతులను ప్రోత్సహిసతున్నారు. భారీ వర్షాల కారణంగా భూమి కొతకు గురికావడంతో ఆనకట్టల్లో పూడిక పేరుకుపోతోంది. వరదలతో దిగువ ప్రవాహాలు పెరుగుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాలు అదే పనిగా సంభవిస్తున్నాయనడానికి ఇదంతా మానవ తప్పిదమని గుర్తించడం లేదు. అవసరాల కోసం అడవులను నరికివేస్తున్నారు. కొండవాలు ప్రాంతాలను తొలగించడం, పరీవాహక ప్రాంతం కుదించుకుపోవడం, జనాభా పెరిగిపోతుండడం వీటన్నిటి ఫలితం ఎంతటి విధ్వంసాన్ని కలిగిస్తుందో ప్రత్యక్షంగా చూస్తున్నాం. ఈ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఒక ప్రణాళికతో ప్రకృతి విధ్వంసాన్ని ఆపితే..కొంతయినా తగ్గించు కోవడం సాధ్యం కాగలదు. తరచుగా సంభవిస్తున్న ఈ విపత్తుల నివారణకు ముందస్తు ప్రణాళికలు ఆలోచించడం లేదు. ఇప్పటికీ సమయం మించిపోలేదు. దీనికంతటికీ కారణమైన పలు అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. చెట్లను నరకడం, గుట్‌ంటలను పిండిచేయడం, కొండవాలు ప్రాంతాలను ధ్వంసం చేసయడం, అడవులను నరకడం తక్షణం ఆపాలి. కాలువుల, చెరువులను పునరుద్ధరించాలి.

ఉత్తేజిత దినపత్రిక



# మహిళలకు బెస్ట్ ఛాయిస్..



మహిళల కోసం స్పెషల్ క్రెడిట్ కార్డును ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన బ్యాంక్ ఆఫ్ భరోడా లాంచ్ చేసింది. తియారా పేరిత ఈ కొత్త క్రెడిట్ కార్డులను అందిస్తోంది. దీని ద్వారా మహిళలకు బ్రాండ్ వోచర్లతో పాటుగా ఓటీటీ ప్రయోజనాలనూ అందిస్తోంది. మరి ఈ తియారా క్రెడిట్ కార్డు వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం.

ప్రభుత్వ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా అనుబంధ సంస్థ బీఓబీ కార్డ్ లిమిటెడ్ సరికొత్త క్రెడిట్ కార్డును లాంచ్ చేసింది. మహిళల కోసం ప్రత్యేకంగా ఈ కార్డును రూపొందించింది. తియారా క్రెడిట్ కార్డు పేరిట ఈ కార్డును అందుబాటులోకి తెచ్చింది. ఈ కార్డు ద్వారా ట్రావెల్, డైనింగ్, లైఫ్ స్టైల్ కేటగిరీల్లో పలు ప్రయోజనాలతో పాటుగా రివార్డు పాయింట్లూ ఇస్తోంది. అంతే కాదు రూపే నెట్‌వర్క్ పై ఈ క్రెడిట్ కార్డు పని చేయనుంది. అంటే యూపీఐ సేవలనూ వినియోగించుకునే అవకాశం కార్డు యూజర్లు ఉంటుంది.

తియారా క్రెడిట్ కార్డు తీసుకున్న మహిళలు మింత్రా, ఫ్లిప్ కార్ట్, నైకా, లాక్మే సలోన్, అర్బన్ కంపెనీలకు చెందిన వోచర్లు ఉచితంగా పొందుతారు. అమెజాన్ ప్రైమ్, డిస్నీ హాట్ స్టార్, గానా ప్లస్ వాటిల్లో ఫ్రీ మెంబర్ షిప్ సైతం లభిస్తుంది. సినిమా టికెట్ల బుకింగ్ పైన రాయితీ లభిస్తుంది. మొత్తంగా వోచర్లు, మెంబర్‌షిప్‌ల కలిపి రూ.31 వేల ప్రయోజనాలు అందిస్తున్నామని బీఓబీ కార్డ్ లిమిటెడ్ తెలిపింది.

తియారా క్రెడిట్ కార్డు పొందాలంటే జాయినింగ్ ఫీ రూ.2499 ప్లస్ జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. వార్షిక రుసుము సైతం ఇంతే మొత్తం కట్టాలి. కార్డు పొందిన 60 రోజుల్లో రూ.25 వేలు విలువైన ట్రాన్సాక్షన్లు చేస్తే జాయినింగ్ ఫీ వాపస్ ఇస్తారు.



ఏడాదిలో రూ.2.50 లక్షలు ఖర్చు చేస్తే వార్షిక రుసుము సైతం రద్దవుతుంది. ఈ కార్డు ద్వారా ట్రావెల్, డైనింగ్, ఇంటర్నేషనల్ కొనుగోళ్లపై ప్రతి రూ.100కు 15 రివార్డ్ పాయింట్లు వస్తాయి. ఇతర ట్రాన్సాక్షన్లకు అయితే ప్రతి రూ.100కు 3 రివార్డ్ పాయింట్లు లభిస్తాయి.

ప్రతి బిల్లింగ్ సైకిల్‌లో రూ.500 వరకు యూపీఐ పేమెంట్లకు మాత్రమే రివార్డ్స్ లభిస్తాయి. ప్రతి త్రైమాసికంలో రూ.500 విలువైన నైకా, ఫ్లిప్ కార్ట్, మింత్రా డిస్కౌంట్ వోచర్లు లభిస్తాయి. ఇక రూ.1500 విలువ చేసే లాక్మే సలోన్ వోచర్ ఉచితంగా లభిస్తుంది. అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్, గానా ప్లస్ వార్షిక సబ్‌స్క్రిప్షన్ ఫ్రీగా లభిస్తుంది. బుక్ మై షోలో సినిమా టెకిట్లు బుకింగ్ చేస్తే రూ.250 డిస్కౌంట్ వస్తుంది. ఇది ప్రతి మూడు నెలలకు ఒకసారి ఉంటుంది. ఏడాదిలో 3 నెలల పాటు స్విగ్గీ వన్ మెంబర్ షిప్ ఉంటుంది. రూ.250 విలువైన బిగ్ బాస్కెట్ డిస్కౌంట్ వోచర్ ప్రతి మూడు నెలలకు ఒకసారి వస్తుంది. వీటితో పాటు హెల్త్ ప్యాకేజీ, రూ.10 లక్షల వరకు వ్యక్తిగత ప్రమాద బీమా, డొమెస్టిక్ ఫ్లైట్ జర్నీల్లో అన్ లిమిటెడ్ లాంజ్ యాక్సెస్, ఫ్యూయల్ సర్ ఛార్జి రద్దు వంటి ప్రయోజనాలు ఉన్నాయి.




# రూ.10వేల పొదుపుతో రూ.13 లక్షలొచ్చాయ్!

మ్యూచువల్ ఫండ్స్‌లో హైరిటర్న్స్ అందిస్తున్న పథకాల్లో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన ఓ ప్రముఖ ఫండ్ నిలుస్తోంది. గడిచిన 5 ఏళ్లలో కాసులు కరిపించింది. రూ.10 వేల సిప్ పెట్టుబడిని రూ.13 లక్షలు చేసింది. ఈ స్కీమ్ గురించి పూర్తి వివరాలు తెలుసుకుందాం.

కొన్ని సంవత్సరాలుగా ఈక్విటీ మార్కెట్ల ఫలితాలు మెరుగ్గా ఉన్నాయి. ఈ క్రమంలో మ్యూచువల్ ఫండ్లలోకి పెట్టుబడులు పెరుగుతున్నాయి. అయితే, మ్యూచువల్ ఫండ్లలో స్మాల్, మిడ్, లార్జ్ క్యాప్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసే పథకాలు ఉంటాయి. తమ ఆర్థిక లక్ష్యాలకు అనువైన, రిస్క్ సామర్థ్యాన్ని బట్టి పోర్ట్ ఫోలియోను నిర్మించుకోవాలి. ఇటీవలి కాలంలో మిడ్ క్యాప్ కేటగిరీలో పలు ఫండ్స్ మంచి ఫలితాలు అందించాయి. ఇవి మిడ్ క్యాప్ కేటగిరీ నుంచి పరిమాణంలో 100-250 మధ్య ర్యాంక్ ఉన్న షేర్లను ఎంచుకుంటాయి. అయితే మిడ్ క్యాప్ ఫండ్లలో రిస్క్ ఎక్కువగా ఉంటుంది. లార్జ్ క్యాప్ ఫండ్ల కంటే మెరుగైన రాబడిని అందించగలవు. హైరిటర్న్స్ అందించిన మిడ్ క్యాప్ ఫండ్లలో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్‌కు చెందిన ఓ స్కీమ్ నిలుస్తోంది.

అదే ఎస్‌బీఐ మ్యాగ్నమ్ మిడ్ క్యాప్ ఫండ్ రెగ్యులర్ స్కీమ్ హైరిటర్న్స్ అందించింది. ఈ స్కీమ్ గత ఏడాది కాలంలో చూస్తే సగటు వార్షిక రాబడి 26.65 శాతంగా ఉంది. అలాగే గత రెండేళ్ల కాలంలో వార్షిక రాబడి 26.96 శాతంగా ఉంది. గత మూడేళ్లలో 19.10 శాతం రాబడులు ఇచ్చింది. గడిచిన 5 సంవత్సరాల కాలంలో సగటు వార్షిక రిటర్న్స్ 27.89 శాతంగా ఉన్నాయి. ఇక గత 10 ఏళ్లలో వార్షిక రాబడులు 16.63 శాతంగా ఉన్నాయి. ఇక ఈ స్కీమ్ లాంచ్ అయిన 2005 నుంచి చూసుకుంటే ఇప్పటి వరకు వార్షిక రాబడి 17.50 శాతం చొప్పున ఉంది.

రూ.10 వేల పొదుపుతో రూ.13 లక్షలు..

ఇక సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పొదుపు చేసిన వారికి సైతం హైరిటర్న్స్ అందించింది ఎస్‌బీఐ మ్యాగ్నమ్ మిడ్ క్యాప్ ఫండ్. గత ఏడాదిలో 21.12 శాతం రాబడి ఇచ్చింది. ఇందులో ఏడాది క్రితం నుంచి నెలకు రూ.10 వేల చొప్పున పొదుపు చేస్తే ఇప్పుడు ఆ విలువ రూ. 1,34,700 వరకు ఉంటుంది. ఇక గత రెండేళ్ల కాలంలో 28.24 శాతం రిటర్న్స్ ఇచ్చింది. నెలకు రూ.10 వేల పొదుపు విలువ ఇప్పుడు రూ.3,25,740 అవుతుంది. ఇక మూడేళ్ల కాలంలో వార్షిక రాబడి 25.46 శాతంగా ఉంది. నెలకు రూ.10 వేలు సిప్ చేసినట్లయితే ఇప్పుడు ఆ విలువ రూ.5,43,950 వరకు ఉంటుంది. ఇగ గత 5 సంవత్సరాల్లో చూస్తే వార్షిక రాబడి 28.05 శాతంగా ఉంది. దీని ప్రకారం రూ.10 వేల పొదుపు రూ. 13,15,528 అవుతుంది. గత 10 సంవత్సరాల్లో ఏడాదికి 19.43 శాతం చొప్పున రాబడి అందింది. దీని ప్రకారం రూ.10 వేల సిప్ పెట్టుబడి రూ. 37 లక్షలు అవుతుంది.

# డెలివరీ ఛార్జీలపై జొమాటోకు కేంద్రం ఝలక్..

డెలివరీ ఛార్జీలు వసూలు చేస్తున్న క్రమంలో జొమాటోకు కేంద్ర ప్రభుత్వం ఝలక్ ఇచ్చింది. డెలివరీ ఛార్జీలపై జీఎస్‌టీకి సంబంధించి బకాయిలు ఉన్నాయని, మిగిలిన పన్ను సొమ్మును చెల్లించాలంటూ నోటీసులు పంపించింది. జొమాటోకు రూ.803 కోట్ల ట్యాక్స్ డిమాండ్ నోటీసులు ఇచ్చింది. దీంతో జొమాటో స్టాక్ నష్టాల్లోకి జారుకుంది. ప్రముఖ ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటోకు కేంద్రం ఝలక్ ఇచ్చింది. మరోసారి వస్తు సేవల పన్ను డిమాండ్ నోటీసులు పంపించింది. వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్న డెలివరీ ఛార్జీపై జీఎస్‌టీ చెల్లించడం లేదని, బకాయిలు చెల్లించాలని కోరుతూ ఈ నోటీసు ఇచ్చింది. ఈ మేరకు తమకు నోటీసు అందిన విషయాన్ని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో జొమాటో కంపెనీ వెల్లడించింది. మొత్తం రూ. 803.4 కోట్ల జీఎస్టీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ నోటీసు వచ్చినట్లు తెలిపిది.

‘ 2019 అక్టోబర్ 29 నుంచి 2022 మార్చి 31 వరకు వసూలు చేసిన డెలివరీ ఛార్జీలపై జీఎస్టీ బకాయిలు రూ. 401.70 కోట్లు ఉన్నట్లు మహారాష్ట్రలోని ఠాణె జీఎస్టీ అధికారులు నోటీసులు పంపించారు. దానిపై వడ్డీ, పెనాల్టీ మరో రూ. 401.70 కోట్లు విధించారు.’ అని రెగ్యులేటరీ ఫైలింగ్‌లో జొమాటో తెలిపింది. డిమాండ్ నోటీసుపై సంబంధిత అధికారుల ముందు అప్పీల్ చేస్తామని పేర్కొంది. ఇది చాలా తీవ్రమైన కేసుగా పేర్కొంది. న్యాయ నిపుణులతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపింది. గతంలోనూ జొమాటోకు ఈ తరహా జీఎస్టీ డిమాండ్ నోటీసులు అందిన సంగతి తెలిసిందే. జొమాటోలో ఫుడ్ ఆర్డర్ చేస్తే అందులో ఆహార పదార్థాల ధరతో పాటు ఫుడ్ డెలివరీ ఛార్జీ, ప్లాట్ ఫామ్ ఫీ వంటివి ఉంటాయి. ప్రీమియం సబ్‌స్క్రిప్షన్ యూజర్లకు డెలివరీ ఛార్జీలు ఉండవు. ప్లాట్ ఫామ్ ఫీపై 5 శాతం ట్యాక్స్ ఉంటుంది. దీనిని 2022, జనవరి నుంచి అమలు చేస్తున్నారు.

కేంద్రం నుంచి జీఎస్టీ డిమాండ్ నోటీసులు అందినట్లు వెల్లడించిన క్రమంలో జొమాటో షేరు నష్టాల్లోకి జారుకుంది. క్రితం రోజు స్టాక్ మార్కెట్ ట్రేడింగ్ సెషన్ ముగింపు ధర రూ. 284.90తో పోలిస్తే ఒక దశలో 2 శాతానికి పైగా నష్టపోయింది. ఆ తర్వాత కొనుగోళ్ల మద్దతు లభించడంతో కోలుకుంది. ఈ వార్త రాసే సమయానికి 0.16 శాతం నష్టంతో రూ. 284.45 వద్ద ట్రేడింగ్ అవుతోంది.

# వరుసగా ఆరోసారి!



ప్రపంచ వ్యాప్తంగా అత్యంత శక్తిమంతమైన 100 మంది మహిళల జాబితాలో నిర్మలమ్మ 28వ స్థానంలో నిలిచారు. గతేడాది 32వ స్థానంలో ఉండగా.. ఈసారి తన స్థానాన్ని మెరుగుపరుచుకున్నారు. భారత్ నుంచి హెచ్‌సీఎల్ కార్పొరేషన్ ఛైర్ పర్సన్ రోష్నీ నాడార్ మల్హోత్రా 81వ స్థానంలో నిలిచారు. గతేడాది 60వ స్థానంలో ఉన్నారు. బయోకాన్ వ్యవస్థాపకురాలు కిరణ్ మజూందార్ షా ఈ ఏడాది ఫోర్బ్స్ జాబితాలో 82వ స్థానం దక్కించుకున్నారు. ఈ జాబితాలో యూరోపియన్ కమిషన్ చీఫ్ ఉర్సులా వాన్ దెర్ లెయెన్ మరోసారి అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన మహిళగా నిలిచారు. యూరోపియన్ సెంట్రల్ బ్యాంక్ అధిపతి క్రిస్టినా లగార్డ్, ఇటీల ప్రధాని జార్జియా మెలోని వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉన్నారు. ఇక బిల్ గేట్స్ మాజీ భార్య మిలిందా ఫ్రెంచ్ గేట్స్ 8వ స్థానాల్ ఉన్నారు. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ మాజీ భార్య మెకంజీ స్కాట్ 9వ స్థానంలో ఉన్నారు. ప్రముఖ పాప్ గాయని టేలర్ స్విఫ్ట్ 23వ స్థానంలో నిలిచారు. భారత్‌లో తొలి పూర్తి స్థాయి ఆర్థిక మంత్రిగా రికార్డ్ సృష్టించారు నిర్మలా సీతారామన్. రాజకీయాల్లోకి రాకముందు బ్రిటన్ అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్, బీబీసీ వరల్డ్ సర్వీసుల్లో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఇక హెచ్‌సీఎల్ వ్యవస్థాపకుడు శివ్ నాడార్ కుమార్తె రోష్నీ నాడార్ మల్హోత్రా జులై 2020లో హెచ్‌సీఎల్ ఛైర్ పర్సన్‌గా బాధ్యతలు స్వీకరించారు. కంపెనీని అగ్ర పథంలో నడిపిస్తున్నట్లు ఫోర్బ్స్ తెలిపింది. 1978లో కిరణ్ మజూందర్ షా బయోకాన్‌ను నెలకొల్పారు. ఆ తర్వాత భారత్‌లో అత్యంత సంపన్న మహిళల్లో ఒకరిగా నిలిచారు.

# గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు..



ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య యుద్ధం ఇప్పట్లో ఆగేలా కనిపించడం లేదు. గురువారం రోజే ఇజ్రాయెల్.. గాజాపై వైమానిక దాడి చేయగా అనేక మంది పాలస్తీనా పౌరులు ప్రాణాలు కోల్పోయారు. మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. అయితే తాజాగా మరోసారి ఇజ్రాయెల్ దాడి చేసింది. ఈ ఘటనలో 30 మంది పాలస్తీనా పౌరులు చనిపోయారు. అలాగే మరో 50 మంది గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింతగా పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఇజ్రాయెల్ దేశానికి హమాస్ మిలిటెంట్ గ్రూపునకు మధ్య యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. హమాస్ లక్ష్యంగా ఇజ్రాయెల్ చేస్తున్న దాడులతో అమాయకులైన పాలస్తీనా ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారు. ఏమాత్రం గ్యాప్ ఇవ్వకుండా ఇజ్రాయెల్ నిత్యం వైమానికి దాడులు, బాంబు దాడులతో రెచ్చిపోతుంది. అయితే గురువారమే గాజాపై వైమానికి దాడులు జరిపిన ఇజ్రాయెల్.. తాజాగా మరోసారి గాజాలోని పోస్టాఫీసు లక్ష్యంగా దాడికి పాల్పడింది. అయితే ఈ ఘటనలో మొత్తం 30 మంది పాలస్తీనా పౌరులు మృతి చెందగా, 50 మంది గాయపడ్డారు. గురువారం జరిగిన దాడిలో మృతుల సంఖ్య 66కు చేరుకుంది.

అలాగే మంగళవారం రోజు అర్ధరాత్రి ఇజ్రాయెల్ సరిహద్దులోని బీట్ లాహియాలో దాడులు జరగ్గా.. ప్రజలు స్థానభ్రంశం అయ్యారు. ఈక్రమంలో ఆయా ప్రజలు ఆశ్రయం పొందుతున్న ఓ ఇంటిపై కూడా దాడి జరగ్గా.. 19 మంది చనిపోయారు. అందులో ఒకే కుటుంబానికి చెందిన 8 మంది ఉండడం గమనార్హం. మరోవైపు సెంట్రల్ గాజాలోని ఓ శరణార్థి శిబిరంపై దాడి జరగగా.. ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కూడా ఉన్నారు. 2023 అక్టోబర్ 7వ తేదీన ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడిలో దాదాపు 12 వందల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అంతేకాకుండా 251 మందిని మిలిటెంట్ సంస్థ బందీలుగా చేసుకుంది. ఇక అప్పటి నుంచి ఇజ్రాయెల్ ప్రతీకార చర్యగా హమాస్‌పై దాడులు చేస్తూనే వస్తోంది. ముఖ్యంగా గాజా లక్ష్యంగా అక్కడి ప్రాంత ప్రజలను ఇళ్ల నుంచి తరిమేసింది. దాదాపుగా 2.3 మిలియన్ల మంది దీని వల్ల నిరాశ్రయులు అయినట్లు తెలుస్తోంది. ఇళ్ల కోల్పోయిన పాలస్తీనియన్లంతా శరణార్థులుగా మారి పలు శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. ఆ విషయం గుర్తించిన ఇజ్రాయెల్ శరణార్థుల శిబిరాలపై కూడా విస్తృతంగా దాడులు చేయడం ప్రారంభించింది. ఈక్రమంలోనే ప్రతినిత్యం వైమానిక, బాంబు దాడులు చేస్తూ రెచ్చిపోతుంది. ఇజ్రాయెల్ దాడులతో ప్రతినిత్యం పదుల సంఖ్యలో పాలస్తీనా పౌరులు చనిపోతున్నారు. ఇప్పటి వరకు టైల్‌అవీవ్ దాడులతో మొత్తం 44 వేల 800 మంది పాలస్తీనియన్లు చనిపోయారని అక్కడ ఆరోగ్య శాఖ వెల్లడించింది. ఇజ్రాయెల్ చేస్తున్న వరుస దాడులతో గాజా రక్తంతో నిండిపోతుంది. పగలు, రాత్రి అనే తేడా లేకుండా బాంబులు, వైమానిక దాడులు జరుగుతుండగా.. అక్కడి ప్రజలంతా ప్రాణాలు అరచేత పట్టుకుని బతుకున్నారు. ఇజ్రాయెల్ హమాస్‌ల మధ్య యుద్ధం ఆగితేనే అమాయక పాలస్తీనా ప్రజలు ప్రాణాలతో ఉంటారు. లేదంటూ మరికొన్ని వేల మంది ప్రాణాలు పోగొట్టుకునే అవకాశం ఉంది.

# తల్లిని ప్రేమకు దూరమైన రెండేళ్ల బాలుడి కథ ఇది!

కనిపించిన గన్ను చేతిలోకి తీసుకొని ఆట ఆడుతున్నాననుకున్నాడు ఓ రెండేళ్ల బాలుడు. కానీ అది లోడ్ చేసి ఉన్న నిజమైన గన్. అది తెలియని బాలుడు తల్లిని కాల్చగా.. ఆమె చనిపోయింది. తల్లి మృతితో రెండేళ్ల బాలుడితో పాటు మరో 8 నెలల బాలుడు తల్లి ప్రేమకు దూరం అయ్యారు. అయితే పిల్లలు ఉన్న చోట గన్ లోడ్ చేసి పెట్టింది ఎవరు, ఈ కేసులో నిందితులుగా పోలీసులు ఎవరిని అరెస్ట్ చేశారో మనం ఇప్పుడు తెలుసుకుందాం.



చిన్న పిల్లలకు అందులోనూ మగ పిల్లలకు గన్ బొమ్మలు అంటే చాలా ఇష్టం. వాటిని చేతుల్లోకి తీసుకుని కాల్చేస్తున్నట్లు నటిస్తే.. వాళ్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చనిపోయినట్లు నటిస్తుండడం మనం చాలా సార్లే చూసి ఉంటాం. అయితే అమెరికాకు చెందిన ఓ బాలుడు కూడా కనిపించిన గన్ తీసుకుని తల్లికి గురి పెట్టాడు. కాల్చాడు కూడా. అయితే ఆ తల్లి కూడా ఒక్కసారిగా కుప్పకూలి పడిపోయింది.

అయితే బాలుడు ఎప్పటిలాగే తల్లి నటిస్తుందనుకుని దగ్గరకు వెళ్లాడు. అమ్మా, అమ్మా అని పిలుస్తూ పిలవసాగాడు. కానీ ఆమె ఎంతకూ లేవలేదు. దీంతో గట్టిగా ఏడవడం ప్రారంభించాడు. అది గమనించిన కుటుంబ సభ్యులు తల్లి దగ్గరకు వచ్చారు. రక్తపుమడుగులో పడి ఉండడం చూసి వెంటనే అంబులెన్సుకు ఫోన్ చేశారు. అయితే చికిత్స పొందతూ ఆ తల్లి మృతి చెందగా.. రెండేళ్ల బాలుడు సహా 8 నెలల బాబు తల్లి ప్రేమకు దూరం అయ్యారు.

అమెరికాలోని కాలిఫోర్నియాలో నివాసం ఉంటున్న 22 ఏళ్ల జెసిన్యా మినాకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. అందులో ఒకరికి రెండేళ్లు కాగా.. మరో బాబుకు 8 నెలల వయసు. అయితే భర్తతో విడాకులు తీసుకున్న ఆమె ప్రస్తుతం 18 ఏళ్ల ప్రియుడు ఆండ్రూ సాంచెస్‌తో కలిసి జీవనం సాగిస్తుంది. అలాగే పిల్లలిద్దరినీ తనే చూసుకుంటోంది. అయితే ఆండ్రూ వద్ద గన్ ఉంది. అతడు చూసుకోకుండా దాన్ని లోడ్ చేసి పెట్టాడు. ఆ గన్ చూసిన రెండేళ్ల బాలుడు బొమ్మ గన్ అనుకున్నాడు. దాన్ని పట్టుకుని ఆడుకునే ప్రయత్నం చేశాడు.

ఈ క్రమంలోనే తల్లిని కాల్చాడు. అయితే నిజమైన గన్ కావడం అందులోనూ అప్పటికే లోడ్ చేసి ఉండడంతో బుల్లెట్ జెసిన్యా మినా ఛాతిలోకి దూసుకెళ్లింది. బాబు ఏడుపు, గన్ చప్పుడుతో ఆండ్రూ వెంటనే విషయాన్ని గమనించాడు. బాబు వద్ద నుంచి గన్ లాక్కొని, అనంతరం ఆమెను ఆస్పత్రికి తీసుకువెళ్లాడు. చికిత్స పొందుతూ మినా మృతి చెందింది. అయితే విషయం తెలుసుకున్న పోలీసులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు.

రెండేళ్ల పిల్లాడు కాల్చడం వల్లే మినా చనిపోయినట్లు తెలుసుకున్నారు. అయితే గన్ లోడ్ చేసి పిల్లల ఉన్న చోట పెట్టినందుకు.. ఆండ్రూను అరెస్ట్ చేశారు. అలాగే గన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. తల్లి మృతితో పాటు ఆమె ప్రియుడు అరెస్ట్ కాగా.. లోకం తెలియని ఇద్దరు పసివాళ్లు అనాథలు అయ్యారు.

# రీల్స్ కోసం ఫోజులు..

ప్రస్తుత డిజిటల్ యుగంలో చాలా మందికి రీల్స్ పిచ్చి పీక్స్‌కి చేరింది. సోషల్ మీడియాలో ఎలాగైనా సెలబ్రిటీ అయిపోవాలని.. తమ వీడియోలు, ఫోటోలు వైరల్ అయి.. వీలైనన్ని లైక్స్, వ్యూస్ సంపాదించేందుకు ఎవరికి తోచిన ప్రయత్నం వారు చేస్తున్నారు. ఈ క్రమంలో కొందరు హద్దులు మీరి ప్రాణాలను ఫణంగా పెడుతున్నారు. ఈ క్రమంలో ప్రాణాలను సైతం రిస్క్‌లో పెట్టి రీల్స్ చేస్తున్నారు. అలాంటి వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వెనక్కి తగ్గడం లేదు. ప్రస్తుతం అలాంటి వీడియో కోసం ప్రయత్నించి ఓ యువతి రైలు నుంచి జారిపడింది. సోషల్ మీడియాలో లైక్‌లు, కామెంట్లు, షేర్ల కోసం రీల్స్, సెల్ఫీలు, వీడియోలు దిగుతూ ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఇటువంటి ఘటనలు సాధారణంగా మారిపోయాయి. తరుచూ ఏదో ఒకచోట ఇలాంటివి జరుగుతూనే ఉన్నాయి. తాజాగా, చైనాకు చెందిన ఓ యువతి... రీల్స్ కోసం ప్రమాద కరంగా వీడియోకు ఫోజులిచ్చి రైల్లో నుంచి పడిపోయింది. అయితే, స్నేహితులు సకాలంలో స్పందించి ఆమెను ఆసుపత్రికి చేరడంతో ప్రాణాపాయం తప్పింది. గతవారం శ్రీలంకలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. వివరాల్లోకి వెళ్తే.. చైనాకు చెందిన ఓ యువతి.. తన స్నేహితులతో కలిసి విహారయాత్ర కోసం ఇటీవల శ్రీలంక వెళ్లింది. అక్కడి పర్యాటక ప్రాంతంలో రైలు ఎక్కి... బోగి తలుపు వద్ద ప్రమాదకరంగా నిలబడి వీడియో తీసుకుంటోంది. ఈ క్రమంలో చెట్ల కొమ్మలు తగిలి ఆమె రైల్లోంచి పడిపోయింది. ఈ విషయం గమనించిన ఆమె స్నేహితులు.. తర్వాత వచ్చిన స్టేషన్‌లో దిగి ఘటనా స్థలానికి చేరుకుని గాయాలతో ఉన్న ఆ యువతిని ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం లేదని వైద్యులు చెప్పడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు. యువతి స్వల్ప గాయాలతో బయటపడినట్లు స్థానిక పోలీసులు వెల్లడించారు. అయితే, రైలు ప్రయాణించేట ప్పుడు ఇలా ప్రవర్తించవద్దని సూచించారు.

రైలు నుంచి పడిపోయినప్పుడు చెట్టు కొమ్మల మధ్య ఇరుక్కు మెల్లగా కిందకు జారడంతో పెను ప్రమాదం నుంచి తప్పించుకుంది. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. నెటిజన్లు తీవ్రంగా మండిపడుతున్నారు. రీల్స్ కోసం ఇలాంటి పిచ్చి పనులు చేయడం ఏంటి? అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చెట్టు కొమ్మల వల్లే ప్రాణాలు దక్కాయని, కొంచెమైనా ఆలోచన ఉండాలని కామెంట్లు చేస్తున్నారు. అయితే, ఇలా ప్రమాదకరంగా యువత రీల్స్ చేయడం ఇదే మొదటిసారి కాదు. కొద్ది నెలల కిందట ఓ మహిళ.. చెంకలో బిడ్డతో దిగుడు బావి గోడ అంచున కూర్చుని రీల్స్ చేసిన వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. ఈ వీడియోను చూసినవారంతా ఆమె తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

# హెచ్-1బీ వీసా లిమిట్‌పై అప్‌డేట్..

భారతీయులు సహా పలు దేశాలకు చెందిన విద్యార్థులు, ఉద్యోగార్థులు ఎంతో ఉత్కంఠగా ఎదురుచూసే హెచ్-1బీ వీసాలకు సంబంధించి అగ్రరాజ్యం అమెరికా కీలక అప్‌డేట్ ఇచ్చింది. 2025 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన వీసాల కోసం తగినన్ని దరఖాస్తులు (పిటిషన్లు) వచ్చినట్లు అమెరికా సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ విభాగం డిసెంబరు 4న వెల్లడించింది. హెచ్-1బీ పొందని పిటిషనర్లకు మరికొన్ని రోజుల్లో ఆన్‌లైన్‌లో సమాచారం అందిస్తామని తెలిపింది. వీటిని పంపడం పూర్తైన తర్వాత.. ఎంపిక కాని వారికి స్టేటస్ మెసేజ్‌ను ఆన్‌లైన్‌లోనూ అందుబాటులో ఉంచుతామని స్పష్టం చేసింది. “2025 ఆర్థిక సంవత్సరానికి హెచ్-1బీ వీసా పిటిషన్ దాఖలు ప్రక్రియ జూన్ 30, 2024తోనే ముగిసింది.. అయితే, 30వ తేదీ ఆదివారం కావడంతో జులై 1న దాఖలైన పిటిషన్లను కూడా గడువులోగా చేసినట్లుగానే పరిగణిస్తాం.. కానీ, వీసా పరిమితి నుంచి మినహాయింపు కలిగిన పిటిషన్ల స్వీకరణ, పరిశీలన కొనసాగుతుంది.. ముఖ్యంగా హెచ్-1బీ వీసాతో అమెరికాలో పనిచేస్తున్న నిపుణుల ఉద్యోగ నిబంధనలు, సంస్థ మార్పు వంటి తదితర కారణాలతో దాఖలు చేసే పిటిషన్ల స్వీకరణ కొనసాగుతుంది” అని యూఎస్‌సీఐసీ పేర్కొంది. మార్చి 6న హెచ్-1బీ వీసా రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభమై... దానిని మార్చి 25 వరకు ఉంటుందని యూఎస్‌సీఐఎస్ ఈ ఏడాది ఆరంభంలో ప్రకటించింది. తర్వాత దానిని మళ్లీ పొడిగించింది. “ప్రస్తుత వీసా ఉద్యోగి అమెరికాలో ఉండగలిగే సమయాన్ని పొడిగింపునకు దాఖలు చేసిన పిటిషన్‌లను మేము ఆమోదించి, ప్రాసెస్ చేయడం కొనసాగిస్తాం” అని తెలిపింది. అంతర్జాతీయ, విదేశీ వృత్తి నిపుణుల సేవలను వినియోగించుకోవాలని భావించే అమెరికా కంపెనీలు తాత్కాలికంగా వీసాలను స్పాన్సర్ చేస్తుంటాయి. ఇందుకోసం ఏటా 85 వేల హెచ్-1బీ వీసాలను అమెరికా జారీ చేస్తుంది. ఇందులో 65 వేలు రెగ్యులర్ క్యాప్ కింద కాగా.. మరో 20 వేల వీసాలను తమ దేశంలో అడ్వాన్స్ డిగ్రీలు చేసిన వారికి మాత్రమే ఇస్తుంది. హెచ్-1బీ వీసాలు ఎక్కువగా పొందుతున్నవారిలో భారతీయులు ఉన్నారు.అయితే, గూగుల్, ఇన్ఫోసిస్, అమెజాన్, ఐబీఎం వంటి దిగ్గజ సంస్థలు 2023 అక్టోబరు 1 నుంచి 2024 సెప్టెంబరు 30 మధ్య ఈ వీసాలను ఇటీవల తగ్గించుకుంటున్నట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# ఆసియా లోని అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కింది

## హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాను సస్యశ్యామలం చేస్తున్న ముఖ్యమంత్రి

## నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కై ముఖ్యమంత్రి ఆరాటం

## రాష్ట్ర జలనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు

**కుప్పం, ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 30**



ఆసియా లోని అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు. శనివారం మధ్యాహ్నం కుప్పం మండలం పరమ సముద్రం చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన జల హారతి బహిరంగ సభలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి మాట్లాడుతూ . . ఆసియా లోని అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాను ముఖ్యమంత్రి సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కై ముఖ్యమంత్రి ఆరాట పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కరువు ప్రాంతమైన రాయలసీమ ను రతనాలసీమగా మార్చాలని నాటి స్వర్గీయ నందమూరి తారకరామ రావు నుండి, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి వరకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, కేసి కెనాల్, హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి, మైలవరం, జీడిపల్లి, గొల్లపల్లి, చిత్రావతి, తదితర జలాశయాలకు అత్యంత నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం తమదేనన్నారు. 1999 జూలై 9 న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా హంద్రీ నీవా కాలువ పనులు భూమి పూజ జరిపారని, తిరిగి ఆయన చేతుల మీదుగా పూర్తి చేసి కుప్పం నీరందించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. 738 కి.మీ ల పొడవున హంద్రీ నీవా కాలువకు 732 మీ ల ఎత్తుకు 27 లిఫ్ట్ ల ద్వారా ఆసియాలోనే అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసి అభినవ శ్రీకృష్ణదేవరాయులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిలిచారని అభివర్ణించారు. ఓటు వేసేవారు అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. గత పాలకులు తమ 5 సం.ల పాలనలో ఏనాడో ఒక తట్ట మట్టిని కూడా వేయలేదని, వారి విధ్వంసకర పాలనలో పోలవరంతో పాటు డయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయ్యిందని, అన్నమయ్య, పులిచింతల గేట్లు కొట్టుకుపోయింది, హెచ్ ఎన్ ఎస్ ఎస్ మోటారు బిల్లు లను కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. తద్వారా రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ముఖ్యమంత్రి గా వై ఎస్ జగన్ నిలిచారన్నారు. సినిమా సెట్టింగ్ లతో హంద్రీ నీవా కాలువ ప్రారంభించి హెలికాప్టర్ వరకు వెళ్ళే లోపే కాలువలో నీరు ఇంకిపోయిందని దుయ్యబట్టారు. అలాగే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్ట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టిన రోజున శ్రీకారం చుడితే ఎన్నికలకు ముందు పనులు పూర్తి చేయకనే జాతికి గత ముఖ్యమంత్రి అంకితం చేశారన్నారు. వారిదంతా అబద్ధపు సంక్షేమన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత ను తీసుకున్న ముఖ్యమంత్రి కి రాయలసీమ ప్రాంత ప్రజలు అండదండలందించాలన్నారు. 19 నియోజకవర్గాల్లోని ప్రతి చెరువుకు నీరందించాలన్నారు. ఆయన మంత్రివర్గంలో తాను పని చేయడం తన భాగ్యమన్నారు. కోట్లమంది జీవితాలను మార్చిన . . మారుస్తున్న ముఖ్యమంత్రికుప్పం ప్రజల కల సాకారమైన వేళఎన్టీఆర్ సంకల్పంను సాకారం చేసిన ముఖ్యమంత్రి :ఎం ఎల్ సి కంచర్ల శ్రీకాంత్ ఎం ఎల్ సి మాట్లాడుతూ కోట్లమంది జీవితాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్చుతున్నారన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ కృష్ణా జలాలను హంద్రీ నీవా ద్వారా కుప్పం కు తీసుకురావడం జరిగిందన్నారు. నాడు స్వర్గీయ ఎన్టీఆర్ సంకల్పం చేస్తే హంద్రీ నీవా ద్వారా జలాలను తెచ్చేందుకు సంకల్పం చేస్తే దాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సాకారం చేశారన్నారు. 2014-19 లో 87 శాతం పనులు పూర్తికాగా తరువాత వచ్చిన వై సి పి ప్రభుత్వం కోర్టు లో కేసులు వేసి పనులు ఆపారన్నారు. ప్రజా సంక్షేమం కోరని వారు పనులను ఆపితే భగీరథ ప్రయత్నానికి మించి శ్రీశైలం నుండి 1200 అడుగుల ఎత్తులో ఉన్న కృష్ణా జలాలను కుప్పానికి తెప్పించి కుప్పం దాహార్తిని సాగునీటిని అందించిన అభినవ భగీరథునిగా నిలిచారన్నారు. కృష్ణా జలాలు పారామసముద్రానికి తెచ్చిన రోజుని సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజుగా అభివర్ణించారు. ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి చెరువుకు నీరు అందించేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించాలన్నారు. ప్రతి పొలానికి ఈ నీరు చేరుతుందని, కలసికట్టుగా అందరం పని చేసి కుప్పం ప్రాంతాన్ని అగ్రగామిగా నిలపాలన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను భవిష్యత్ తరాలు గుర్తించుకుంటాయి:ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావుచిత్తూరు ఎం.పి మాట్లాడుతూ. . శ్రీశైలం నుండి 735 కి.మీ ల ప్రయాణం చేసి చివరి మైలు కుప్పం లోని పరమసముద్రం కు కృష్ణా జలాలు చేరిందన్నారు. తద్వారా వ్యవసాయం చాలా బాగా పెరగడమే కాకుండా భూగర్భ జలాలు కూడా పెరుగుతుందన్నారు. కుప్పం నియోజకవర్గం లోని 530 చెరువులకు నీరు చేరాలన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళు గా రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తూ కేంద్రప్రభుత్వం నుండి ఎన్నో నిధులను రాష్ట్రానికి ముఖ్యమంత్రి తీసుకొస్తున్నారన్నారు. భవిష్యత్ తరాల వారు సి ఎం లాంటి వ్యక్తి చేసిన అభివృద్ధి గురించి మాట్లాడుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్.ప్రద్యుమ్న, జలవనరుల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి. సాయి ప్రసాద్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జే సి విద్యాధరి, కడా పిడి వికాస్ మర్మత్, పలమనేరు ఎం ఎల్ ఏ ఎన్. అమరనాథ్ రెడ్డి, ఏ పి ఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం నాయుడు, జిల్లా అధికారులు, కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమం అనంతరం . .

సభా వేదిక సమీపం లో కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుప్పం ప్రకృతి దర్శిని వాహనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి కుప్పం ప్రకృతిదర్శిని బ్రౌచర్ ను ఆవిష్కరించారులి

కుప్పం పురపాలక సంఘం ఏర్పాటు చేసిన %ఖిఎెష్ఘు% రథం ను పరిశీలించారు.

బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి మరియు పరిశోధనా సంస్థ, కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ వ్యాధి అవగాహన మరియు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి సంబంధించిన కార్యక్రమంలో భాగంగా సంచార స్క్రీనింగ్ వాహనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.

# డా.బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు

**స్థలాన్ని పరిశీలించిన పంచాయతి రాజ్ శాఖ ఇంజనీర్**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 30 శనివారం టౌన్ ఎమ్మిగనూరు పట్టణంలో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన నిర్మాణానికి సర్వేనెంబర్లు 251/1, 251/3 లో గల విస్తీర్ణం: 1.60 ఎకరముల భూమిని ప్రభుత్వం 2018 లో కేటాయించింది. అందులో భవన నిర్మాణాన్ని చేపట్టేందుకుగాను నిధులు కేటాయింపు విషయములో కమిటి సభ్యులు సంబంధిత అధికారులకు విన్నవించడంతో కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాషా గారి ఆదేశాల మేరకు సాంఘిక సంక్షేమ శాఖ జీవో ఎం.ఎస్. నెంబర్: 35 %వాఔా (దీబ౨% - 1) డిపార్ట్ మెంట్ తేది:4-6-2013 డిపిఆర్ మేరకు ప్రణాళిక సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ శాఖ ను ఆదేశించడంతో శనివారం శాఖ ఇంజనీరు జయన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ భవన సాధన కమిటి సభ్యులతో కలసి స్థలాన్ని పరిశీలించారు. రూ.50 లక్షల వ్యయంతో భవన నిర్మాణం చేపట్టేందుకు ప్రతిపాదనలు పంపుతున్నట్లు ఇంజనీరు తెలిపారు. ఈ సందర్భంగా డా. బిఆర్ అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న మాట్లాడుతూ... అంబేద్కర్ భవన స్థలాన్ని 2018 లో ఆరు సంవత్సరాలు సుదీర్ఘ పోరాట ఫలితంగా మా కమిటీ సాధించిందని గుర్తు భవన నిర్మాణం కోసం గతంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ కు, డైరెక్టర్,సాంఘిక సంక్షేమ శాఖ అమరావతి, కర్నూలు జిల్లా కలెక్టర్ కు విన్నవించడం భవన నిర్మాణమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ , రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ డోల బాల వీరాంజనేయ స్వామి, కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తి పార్థీ నాగరాజు, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ బి వి జయ నాగేశ్వర రెడ్డి గార్లను అంబేద్కర్ భవన సాధన కమిటీ కలిసి రూ.2 కోట్లు నిధులు మంజూరు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి గౌరవాధ్యక్షులు యస్. దేవ సహాయం, కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న, సభ్యులు జి. ఆనంద్ చైతన్య మాదిగ, రుద్రాక్షల పెద్దయ్య బుడగ జంగం, ఎల్ఐసి పరిగెల భాస్కర్, ఎరుకల కృష్ణ,ఆరెకంటి భాస్కర్, రుద్రాక్షల దస్తగిరి బుడగ జంగం, కనకవీడు రాజు, ఆర్ అండ్ బి ప్రభు కుమార్, రోజా ఆర్ట్స్ ఉసేని, కూలూరు ఇసాక్, పొనకలదిన్నె లక్ష్మన్న, సోమల గూడూరు రాజు తదితరులు పాల్గొన్నారు.

# బోయ నాగమ్మ గారి చిత్రపటానికి నివాళులు అర్పించిన శ్రీమతి బుట్టా రేణుక దంపదులు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి ఎమ్మిగనూరు ఆగస్టు 30 శనివారం**



బివైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొనెగండ్ల దొరబాబు నాయుడు గారి తల్లి బోయ నాగమ్మ ఇటీవల అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషాదకర వార్త తెలుసుకున్న ఎమ్మిగనూరు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక , పార్టీ సీనియర్ నాయకుడు శ్రీ బుట్టా శివ నీలకంఠ గారితో కలిసి దొరబాబు కుటుంబ సభ్యులకు కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా నాయకులు బోయ నాగమ్మ గారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం దొరబాబు నాయుడు గారిని, కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబం ధైర్యంగా నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంస్కృతిక విభాగ కార్యదర్శి కాశిరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మన్సూర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి, పొట్టపాశం మాజీ సర్పంచ్ గంగాధర్, నగేష్, ఖాజా, రఘు, సైకిల్ షాప్ రాముడు తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వెళ్లి రావయ్యా..మళ్లీ తరలి రావయ్య

## - ఘనంగా వినాయక నిమజ్జనం

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి**



: బేతంచర్ల పట్టణంలో మూడు రోజులు పూజలు అందుకున్న గణనాథులు శనివారం గంగ ఒడికి తరలాయి జలశయాలు వినాయక ఘాట్ లో నిమజ్జనం చేశారు.యువత ఉల్లాసంగా ఉత్సాహంగా విగ్రహాలను ఊరేగించారు.లడ్డు వేలంలో భక్తులు పోటాపోటీగా పాల్గొన్నారు.భక్తులు కోలాటాలు డప్పు వాయిద్యాల ప్రత్యేక వేషధారణ భజనతో ఉత్సాహంగా ఊరేగింపులోభక్తులు పాల్గొన్నారు. డోన్ డిఎస్పి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సిఐ వెంకటేశ్వరరావు,ఎస్సై రమేష్ బాబు,లు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు నిర్వహించారు.

# మోడల్ స్కూల్ ను తనిఖీ చేసిన స్టేట్అసిస్టెంట్ అకాడమిక్ మోనిటరింగ్ అధికారి

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిది**



:బేతంచెర్ల పట్టణ సమీపంలోని గోరుమానుకొండ ఏపీ మోడల్ స్కూల్ ను స్టేట్ అసిస్టెంట్ అకాడమిక్ మానిటరింగ్ అధికారి సలీం భాష శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహార నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థుల ఎస్.ఏ వన్ అసెస్మెంట్ బుక్ లెట్స్ ను పరిశీలించి విద్యార్థులకు మరియు ఉపాధ్యాయులకు సూచనలు చేశారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం మెనూ పరిశీలించి భోజన యొక్క నాణ్యతను విద్యార్థులనుఅడిగి తెలుసుకున్నారు.మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.విద్యార్థులు యొక్క హాజరు పెంచాలని పది మరియు ఇంటర్మీడియట్ లో 100% ఫలితాలు సాధించేలా కార్యాచరణ రూపొందించుకుని అమలు చేయాలని మరియు విద్యా శక్తి ప్రోగ్రాం తప్పనిసరిగా అమలు చేసి రాబోయే కాలంలో ఇంటర్మీడియట్ విద్యార్థులను నీట్ మరియు ఎంసెట్ పరీక్షలకు సిద్ధం చేసి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఉపాధ్యాయులకు ఎన్.ఎం.ఎం.ఎస్.పరీక్షలకు ఎనిమిదో తరగతి విద్యార్థులను సిద్ధం చేసి అత్యధిక మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కోరారు. తనిఖీలో ప్రిన్సిపాల్ టీ .మరియదాస్ పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




# వ్యక్తిగత పరిశుభ్రతతోనే అంటువ్యాధులు దూరం: డాక్టర్ నిస్సి గ్రేసి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 30**

పాఠశాలలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు, వర్షాకాలంలో సంభవించే అంటువ్యాధుల పట్ల దూరంగా ఉండాలని సి.బెళగల్ ప్రాథమిక కేంద్రం వైద్యురాలు డాక్టర్ నిస్సి గ్రేసి అన్నారు. శనివారం సి.బెళగల్ మండల కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల బాలుర వసతి గృహం నందు విద్యార్థులకు వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వసతిగృహంలోని రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ఎత్తు, బరువు కొలవడం జరిగింది. వసతి గృహాల్లో వర్షాకాలంలో తేలుకాటుకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ నిస్సి గ్రేసి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు వర్షాకాలంలో సంభవించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వసతి గృహంలో అనారోగ్యంగా ఉన్న విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిస్సిగ్రేసి, హెల్త్ ఎడ్యుకేటర్ పుష్పవతమ్మ, ఆరోగ్య కార్యకర్తలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనంలో అపశృతి ...విద్యుత్ ఘాతంతో యువకుడు మృతి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్**





సి.బెళగల్ మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన వినాయక నిమజ్జనంలో అపశృతి చోటుచేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళితే సి.బెలగల్ గ్రామానికి చెందిన మాల దాసరి రుద్రయ్య, లక్ష్మీదేవిలకు ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు కలరు. శుక్రవారం రాత్రి 11 గంటల సమయంలో జరిగిన వినాయక నిమజ్జనం ఊరేగింపులో కృష్ణదొడ్డి గ్రామ రోడ్డులో చెరువు కట్టపై ఉన్న విద్యుత్తు వైర్లకు వినాయక విగ్రహం తగలడంతో కరెంటు, విగ్రహంతో పాటు ట్రాక్టర్ పై ఉన్న వారందరికీ షాక్ సర్క్యూట్ అయ్యింది. ఈ ఘటనలో రుద్రయ్య ఏకైక కుమారుడు చందు (19) తీవ్ర అస్వస్థతకు గురికావడంతో వెంటనే సి.బెళగల్ స్థానిక పిహెచ్సి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో పిహెచ్సి వైద్యులు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించాలని కుటుంబ సభ్యులకు తెలిపారు. చందును కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యలో తమ కుమారుడు చనిపోయాడని తండ్రి రుద్రయ్య తెలిపాడు.

**వైసీపీ నాయకుల పరామర్శ :**

సి.బెళగల్ గ్రామానికి చెందిన రుద్రమోహన్ కుమారుడు శుక్రవారం రాత్రి వినాయక నిమజ్జనంలో విద్యుత్ ఘాతంతో మృతి చెందాడన్న విషయాన్ని మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి ద్వారా సమాచారం తెలుసుకున్న మాజీ కూడా చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి, కోడుమూరు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ ఆదిమూలపు సతీష్ శనివారం చందు మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, సర్పంచ్ పాండురంగన్న తదితరులు ఉన్నారు .

ఉత్తేజిత దినపత్రిక



# స్మశాన వాటికకు వెళ్లాలంటే... వంక దాటాల్సిందే.....!

తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉప్పర్లపల్లి గ్రామ ప్రజలు.
వంక దాటలేక అంతక్రియలకు దూరమవుతున్న మహిళలు, చిన్నారులు.
ఈ సమస్యను పరిష్కరించాలని మండల అధికారులను వేడుకుంటున్న ఉప్పర్లపల్లె గ్రామ ప్రజలు.

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**



మండల పరిధిలోని గల ఉప్పర్లపల్లి గ్రామ ప్రజలు స్మశాన వాటికకు వెళ్లాలంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని వంకను దాటి స్మశానని వాటికకు వెళ్ళాలి. శనివారం రోజున గ్రామ వీఆర్ఏ తలారి లక్ష్మన్న అంత్యక్రియలను నిర్వహించడానికి కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు నీరు ప్రవహిస్తున్న వంకను దాటగడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని స్మశాన వాటికకు చేరుకున్నారు. వంక దాటే సమయంలో ఏ ప్రమాదం సంభవిస్తుందో అని గ్రామ ప్రజలు భయబ్రాంతులకు గురవుతున్నారు. చిట్ట చివరగా నిర్వహించే అంత్యక్రియలకు వంక వలన మహిళలు,చిన్నారులు దూరం అవుతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చిట్టచివరిగా చేసే కార్యక్రమాలను కూడా కుటుంబ సభ్యులందరూ కలిసి నిర్వహించలేక పోతున్నామని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. అదేవిధంగా స్మశాన వాటికకు వెళ్లే దారి ముళ్ళ కంపలతో నిండిపోయిందని గ్రామ ప్రజలు తెలియజేస్తున్నారు. ఇప్పటికైనా మండల స్థాయి,గ్రామపంచాయతీ అధికారులు స్పందించి స్మశాన వాటిక ప్రత్యేక మార్గాన్ని ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కార మార్గాన్ని చూపాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా ఈ సమస్యపై పత్తికొండ శాసనసభ్యులు కే. ఈ శాంబాబు చొరవ చూపాలని గ్రామ ప్రజలు కోరుచున్నారు.

# నూతన పీఏసీ-5 భవనాన్ని పరిశీలించిన టీటీడీ చైర్మన్

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 30**



. తిరుమలలో నూతనంగా నిర్మించిన యాత్రికుల వసతి సముదాయం-5 భవనాన్ని టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో శ్రీ సి. హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి శనివారం పరిశీలించారు. భవనంలోని హాళ్లు, కళ్యాణ కట్ట, మరుగుదొడ్లు, అన్న ప్రసాద వితరణ కేంద్రాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అనంతరం చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ ఇంజనీరింగ్ అధికారులు అద్భుతంగా ఈ సముదాయాన్ని నిర్మించారని అభినందించారు. 2018లో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో బోర్డు ఆమోదం తెలిపిన ఈ ప్రాజెక్టు ద్వారా తిరుమలలో యాత్రికుల వసతి సమస్యకు కొంత మేర ఉపశమనం కలుగుతుందని తెలిపారు. ప్రస్తుతం తిరుమలలో 45 వేలమందికి మాత్రమే వసతి సౌకర్యాలు ఉన్నాయని, కొత్తగా నిర్మించిన పీఏసీ%-%5లో 2,500 మంది యాత్రికులు సులభంగా వసతి పొందగలరని వివరించారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రానున్న బ్రహ్మోత్సవాల సమయంలో ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా ఈ సముదాయాన్ని భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. అదనపు ఈవో శ్రీ సి. హెచ్. వెంకయ్య చౌదరి మాట్లాడుతూ యాత్రికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నూతన పీఏసీ భవనంలో అనేక ఆధునిక మార్పులు చేశామని పేర్కొన్నారు. 2,500 మందికి వసతి సౌకర్యం కల్పించినప్పటికీ, అవసరమైతే మరో 1,000 మంది యాత్రికులను కూడా సర్దుబాటు చేసుకునే అవకాశం ఉందని వివరించారు. చంటి పిల్లల తల్లుల కోసం ప్రత్యేకంగా మిల్క్ ఫీడింగ్ గది ఏర్పాటు చేశామని చెప్పారు. ఒకేసారి 1,400 మంది అన్నప్రసాదాలు స్వీకరించే విధంగా విస్తృతమైన అన్నప్రసాదాల హాలును ఏర్పాటు
చేశారు. ప్రథమ చికిత్స కేంద్రం, కళ్యాణకట్ట, అన్న ప్రసాద వితరణ కేంద్రం, తదితర అన్ని అవసరమైన సదుపాయాలను ఈ భవనంలో కల్పించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ సీఈ శ్రీ సత్య నారాయణ, ఈఈలు శ్రీ వేణు గోపాల్, శ్రీ శ్రీనివాస రావు, శ్రీ సుధాకర్, డిప్యూటీ ఈవోలు శ్రీ రాజేంద్ర, శ్రీ సోమన్నారాయణ, డీఈ శ్రీ చంద్రశేఖర్, వీజీవో శ్రీ సురేంద్ర, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆగష్టు 31న తిరుపతిలో శ్రీ ఆదిభట్ల నారాయణదాసు 160వ జయంతి మహోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

**తిరుపతి, 2025 ఆగస్టు 30**

హరికథా పితామహునిగా వినుతికెక్కిన శ్రీమదజ్జాడ ఆదిభట్ల నారాయణదాస 160వ జయంతిని ఆగష్టు 31వ తేదీ తిరుపతి మహతి కళాక్షేత్రంలో వైభవంగా నిర్వహించేందుకు టీటీడీ హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఇందులో భాగంగా ఉదయం 8.30 గంటలకు ఎస్వీ సంగీత కళాశాల ప్రాంగణంలోని శ్రీ ఆదిభట్ల నారాయణదాసు విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, బృందగానం నిర్వహిస్తారు. అనంతరం మహతి కళాక్షేత్రంలో ఉదయం 9 గంటల నుండి హరికథ ప్రాశస్త్యము, హరికథ %-% ధర్మ ప్రచారం, శ్రీ ఆదిభట్ల నారాయణదాసు జీవిత విశేషాలు, ప్రముఖ కళాకారులతో హరికథాగానం తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నారు. సెప్టెంబరు 1 నుండి 10వ తేదీ వరకు "హరికథ వైభవం" సెప్టెంబరు 1 నుండి 10వ తేదీ వరకు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో హరికథ కళాకారులకు " హరికథ వైభవం " పేరిట శిక్షణ కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమం వారి నైపుణ్యాలను మెరుగు పరచుకునేందుకు ఉపయోగపడనుంది. ఎంపిక చేసిన 180 మంది హరికథకులకు తిరుపతి శ్వేత భవనంలో ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎస్ వి సి సి డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది

**ప్రతి నియోజకవర్గంలోని యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చారని , అందులో భాగంగానే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు ఎస్ వి సి సి డిగ్రీ కళాశాల,ఆధ్వర్యంలో ఈరోజు జాబ్ మేళా నిర్వహించడం జరిగినది.**

**తిరుపతి నియోజకవర్గంలోని ఎస్ వి సి సి డిగ్రీ కళాశాల నందు జరిగిన జాబ్ మేళా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా లిశ్రీ సందీప్ రఘు వాన్సీ , %ఞూ%, ట్రైనీ కలెక్టర్,తిరుపతి జిల్లా వారు ఈ జాబ్ మేళాను ప్రారంభించారు.**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 30**




: ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని, ప్రతి నియోజకవర్గ స్థాయిలో నిర్వహిస్తున్న జాబ్ మేళా లను యువత సద్వినియోగం చేసుకోవాలి అని ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘు వాన్సీ , %ఞూ%, ట్రైనీ కలెక్టర్,తిరుపతి జిల్లా వారు తెలిపారు. ట్రైనీ కలెక్టర్ గారు మాట్లాడుతూ.. ప్రభుత్వం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టిందని అందులో భాగంగానే ప్రతి నియోజకవర్గంలో మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అలాగే జాబ్ మేళాకు హాజరైన యువతీ యువకులను ఉద్దేశించి ట్రైనీ కలెక్టర్ గారు మాట్లాడుతూ జాబ్ మేళాకు హాజరైన కంపెనీలలో ఇంటర్వ్యూకి హాజరై వేతనంతో సంబంధం లేకుండా యువతీ యువకులు ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా గౌరవ ట్రైనీ కలెక్టర్ గారు జాబ్ మేళాలో హాజరైన హెచ్ఆర్ ప్రతినిధులతో వారి కంపెనీ డీటెయిల్స్ మరియు వేతన విషయాలు తెలుసుకున్నారు. ఈ జాబ్ మేళాలో సెలెక్ట్ అయిన యువతి యువకులకు గౌరవ ట్రైనీ కలెక్టర్ మరియు శ్రీ రవీంద్ర గారు మెప్మా పిడి ద్వారా ఆఫర్ లెటర్స్ ఇవ్వడం జరిగింది. ఆర్. లోకనాథం, డిఎస్డివో, %ూజూంంఎ% , మాట్లాడుతూ.. జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగం కల్పించే దిశగా జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతుందని ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్ మేళాకి 14 బహుళ జాతీయ కంపెనీలు జాబ్ మేళాకు హాజరు అవ్వగా 172 మంది హాజరవుగా, 107 మంది వివిధ కంపెనీలకు సెలెక్ట్ అవడం జరిగినది మరియు 12 మంది షార్ట్ లిస్ట్ అవడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ రవీంద్ర గారు పీడీ, మెప్మా ,తిరుపతి జిల్లా ఆర్.లోకనాథం గారు ,జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి ,తిరుపతి జిల్లా , శ్రీ నాగరాజా గారు, ప్రిన్సిపాల్ ,ఎస్ వి సి సి డిగ్రీ కళాశాల మరియు ఎస్ వి సి సి డిగ్రీ కళాశాల మేనేజ్మెంట్, మరియు ఏపీ ఎస్ ఎస్ డి సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మర్యాదపూర్వక సమావేశం

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ బుట్టా రేణుక, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గార్లతో నందవరం మండల నాయకుల మర్యాదపూర్వక సమావేశం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 30 శనివారం నియోజకవర్గంలో పార్టీ శ్రేణుల బలోపేతం, అభివృద్ధి కార్యక్రమాల రూపకల్పనపై దిశానిర్దేశం చేయడం కోసం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక మరియు రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ గారిని నందవరం మండల పార్టీ అధ్యక్షులు జే. శివారెడ్డి గౌడ్ , మిట్ట సోమాపురం మరియు చిన్నకొత్తిలికి గ్రామాల నాయకులు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.బి
ఈ సందర్భంగా నరసింహులు, తాయప్ప, చిన్నరముడు, డీలర్ బుజ్జన్న, గోవిందు, రామాంజనేయులు, వీరేష్, వెంకటేష్, నరసింహులు, శ్రీకాంత్, పెద్ద నరసింహులు, సోమదాస్, సోమన్న, హనుమంత్, బోయరాజు, బద్రి, మల్లయ్య, విజయ్, నాగేష్, హనుమంత్ తదితరులు పాల్గొన్నారు.బి

# నిమజ్జనం మహోత్సవం



ఎమ్మిగనూరు పట్టణంలో నిన్న జరిగినటువంటి గణేష్ నిమజ్జనం మహోత్సవం ఎమ్మిగనూర్ డీఎస్పీ గారి ఆధ్వర్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో గణేష్ నిమజ్జనం జరిపినందుకు డీఎస్పీ భార్గవి మేడం గారికి, పట్టణ సీఐ, రూరల్ సీఐ గార్లకు,పట్టణ,రూరల్ ఎస్సై గార్లకు మరియు పోలీస్ సిబ్బంది వారందరికీ కృతజ్ఞతాభినందనలు తెలియజేయడం జరిగింది ఇట్లు యం. మధు బాబు మాజీ కౌన్సిలర్ వైస్సార్సీపీ నాయకులు మాలమహానాడు జిల్లా అధ్యక్షులు

# గంగవరం గ్రామ సీనియర్ నాయకులు ప్రహల్లధ రెడ్డి గారిని పరామర్శించిన

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక, రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**




ఎమ్మిగనూరు ఆగస్టు 30 శనివారం నందవరం మండలంలోని గంగవరం గ్రామానికి చెందిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ ప్రహల్లధ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందుతున్న విషయం తెలిసిన వెంటనే ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ పార్లమెంట్ సభ్యురాలు శ్రీమతి బుట్టా రేణుక , రాష్ట్ర యువజన విభాగ ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ నందవరం మండల పార్టీ అధ్యక్షులు జే.శివారెడ్డి , రాష్ట్ర మేధావుల ఫోరం సంయుక్త కార్యదర్శి కె.ఆర్. లక్ష్మి కాంత్ రెడ్డి , రాష్ట్ర బిసి సెల్ సంయుక్త కార్యదర్శి వీరుపాక్షి రెడ్డి సీనియర్ నాయకులు కె.ఆర్. రామకోటేశ్వర్ రెడ్డి , నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి , ప్రచార విభాగ అధ్యక్షులు చాంద్ భాష మండల ఉపాధ్యక్షులు రాఘవరెడ్డి ఆయన నివాసానికి చేరుకుని ఆయనను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు..ఈ కార్యక్రమంలో మండల యువజన విభాగం అధ్యక్షులు సూర్యప్రకాష్ రెడ్డి, మనోహర్ రెడ్డి, జయరామ్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, శివన్న, టి. నరసింహులు, దేవరాజు, బద్రి, సోమన్న, మల్లయ్య, హనుమంతు, వెంకటేశులు, విజయమోహన్ రెడ్డి, రంగారెడ్డి, సంజీవ రెడ్డి, బాలారెడ్డి, నరసింహులు, రాఘవరెడ్డి, శంకర్ రెడ్డి, కృష్ణమూర్తి, రామంజి, దస్తగిరి, అలాగే సోషల్ మీడియా నియోజకవర్గ అధ్యక్షులు ఎం.యండి. షరీఫ్, జిల్లా కార్యదర్శి కదిరికోట రాజ్‌కుమార్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.బి

# ఆసియా లోని అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కింది

**హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాను సస్యశ్యామలం చేస్తున్న ముఖ్యమంత్రినిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కై ముఖ్యమంత్రి ఆరాటం రాష్ట్ర జలనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**

**కుప్పం, ఉత్తేజిత ప్రతినిధి,ఆగస్టు 30**




ఆసియా లోని అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందని రాష్ట్ర జలవనరుల శాఖామాత్యులు నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.
శనివారం మధ్యాహ్నం కుప్పం మండలం పరమ సముద్రం చెరువు సమీపంలో ఏర్పాటు చేసిన జల హారతి బహిరంగ సభలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి మాట్లాడుతూ . . ఆసియా లోని అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా కరువు ప్రాంతమైన రాయలసీమ జిల్లాను ముఖ్యమంత్రి సస్యశ్యామలం చేస్తున్నారన్నారు. నిరంతరం ఈ ప్రాంత అభివృద్ధి కై ముఖ్యమంత్రి ఆరాట పడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి కరువు ప్రాంతమైన రాయలసీమ ను రతనాలసీమగా మార్చాలని నాటి స్వర్గీయ నందమూరి తారకరామ రావు నుండి, నేటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి వరకు తెలుగు గంగ, గాలేరు నగరి, హంద్రీనీవా, కేసి కెనాల్, హెచ్ ఎల్ సి, ఎల్ ఎల్ సి, మైలవరం, జీడిపల్లి, గొల్లపల్లి, చిత్రావతి, తదితర జలాశయాలకు అత్యంత నిధులు ఖర్చు చేసిన ప్రభుత్వం తమదేనన్నారు. 1999 జూలై 9 న రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా హంద్రీ నీవా కాలువ పనులు భూమి పూజ జరిపారని, తిరిగి ఆయన చేతుల మీదుగా పూర్తి చేసి కుప్పం నీరందించి తమ చిత్తశుద్ధిని నిరూపించుకున్నారన్నారు. 738 కి.మీ ల పొడవున హంద్రీ నీవా కాలువకు 732 మీ ల ఎత్తుకు 27 లిఫ్ట్ ల ద్వారా ఆసియాలోనే అతిపెద్ద కెనాల్ ను పూర్తి చేసి అభినవ శ్రీకృష్ణదేవరాయులుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నిలిచారని అభివర్ణించారు. ఓటు వేసేవారు అభివృద్ధికే పట్టం కట్టాలన్నారు. గత పాలకులు తమ 5 సం.ల పాలనలో ఏనాడో ఒక తట్ట మట్టిని కూడా వేయలేదని, వారి విధ్వంసకర పాలనలో పోలవరంతో పాటు డయాఫ్రమ్ వాల్ ధ్వంసం అయ్యిందని, అన్నమయ్య, పులిచింతల గేట్లు కొట్టుకుపోయింది, హెచ్ ఎన్ ఎస్ ఎస్ మోటారు బిల్లు లను కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు. తద్వారా రాయలసీమకు తీరని ద్రోహం చేసిన ముఖ్యమంత్రి గా వై ఎస్ జగన్ నిలిచారన్నారు. సినిమా సెట్టింగ్ లతో హంద్రీ నీవా కాలువ ప్రారంభించి హెలికాప్టర్ వరకు వెళ్ళే లోపే కాలువలో నీరు ఇంకిపోయిందని దుయ్యబట్టారు. అలాగే అత్యంత వెనుకబడిన ప్రాంతమైన ప్రకాశం జిల్లాలోని వెలుగొండ ప్రాజెక్ట్ ను రాష్ట్ర ముఖ్యమంత్రి పుట్టిన రోజున శ్రీకారం చుడితే ఎన్నికలకు ముందు పనులు పూర్తి చేయకనే జాతికి గత ముఖ్యమంత్రి అంకితం చేశారన్నారు. వారిదంతా అబద్ధపు సంక్షేమన్నారు. రాయలసీమను రతనాల సీమగా మార్చే బాధ్యత ను తీసుకున్న ముఖ్యమంత్రి కి రాయలసీమ ప్రాంత ప్రజలు అండదండలందించాలన్నారు. 19 నియోజకవర్గాల్లోని ప్రతి చెరువుకు నీరందించాలన్నారు. ఆయన మంత్రివర్గంలో తాను పని చేయడం తన భాగ్యమన్నారు. కోట్లమంది జీవితాలను మార్చిన . . మారుస్తున్న ముఖ్యమంత్రికుప్పం ప్రజల కల సాకారమైన వేళఎన్టీఆర్ సంకల్పంను సాకారం చేసిన ముఖ్యమంత్రి :ఎం ఎల్ సి కంచర్ల శ్రీకాంత్ ఎం ఎల్ సి మాట్లాడుతూ కోట్లమంది జీవితాలను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల ద్వారా మార్చుతున్నారన్నారు. కుప్పం నియోజకవర్గ ప్రజల ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ కృష్ణా జలాలను హంద్రీ నీవా ద్వారా కుప్పం కు తీసుకురావడం జరిగిందన్నారు. నాడు స్వర్గీయ ఎన్టీఆర్ సంకల్పం చేస్తే హంద్రీ నీవా ద్వారా జలాలను తెచ్చేందుకు సంకల్పం చేస్తే దాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి సాకారం చేశారన్నారు. 2014-19 లో 87 శాతం పనులు పూర్తికాగా తరువాత వచ్చిన వై సి పి ప్రభుత్వం కోర్టు లో కేసులు వేసి పనులు ఆపారన్నారు. ప్రజా సంక్షేమం కోరని వారు పనులను ఆపితే భగీరథ ప్రయత్నానికి మించి శ్రీశైలం నుండి 1200 అడుగుల ఎత్తులో ఉన్న కృష్ణా జలాలను కుప్పానికి తెప్పించి కుప్పం దాహార్తిని సాగునీటిని అందించిన అభినవ భగీరథునిగా నిలిచారన్నారు. కృష్ణా జలాలు పారామసముద్రానికి తెచ్చిన రోజుని సువర్ణ అక్షరాలతో లిఖించదగ్గ రోజుగా అభివర్ణించారు. ఈ మహోన్నత కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్ళవలసిన అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో ప్రతి చెరువుకు నీరు అందించేలా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి ఆదేశించాలన్నారు. ప్రతి పొలానికి ఈ నీరు చేరుతుందని, కలసికట్టుగా అందరం పని చేసి కుప్పం ప్రాంతాన్ని అగ్రగామిగా నిలపాలన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను భవిష్యత్ తరాలు గుర్తించుకుంటాయి:ఎంపి దగ్గుమళ్ళ ప్రసాద్ రావు
చిత్తూరు ఎం.పి మాట్లాడుతూ. . శ్రీశైలం నుండి 735 కి.మీ ల ప్రయాణం చేసి చివరి మైలు కుప్పం లోని పరమసముద్రం కు కృష్ణా జలాలు చేరిందన్నారు. తద్వారా వ్యవసాయం చాలా బాగా పెరగడమే కాకుండా భూగర్భ జలాలు కూడా పెరుగుతుందన్నారు. కుప్పం నియోజకవర్గం లోని 530 చెరువులకు నీరు చేరాలన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లు గా రాష్ట్ర ముఖ్యమంత్రి పని చేస్తూ కేంద్రప్రభుత్వం నుండి ఎన్నో నిధులను రాష్ట్రానికి ముఖ్యమంత్రి తీసుకొస్తున్నారన్నారు. భవిష్యత్ తరాల వారు సి ఎం లాంటి వ్యక్తి చేసిన అభివృద్ధి గురించి మాట్లాడుకుంటారన్నారు.
ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కార్యదర్శి పి.ఎస్.ప్రద్యుమ్న, జలవనరుల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జి. సాయి ప్రసాద్, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జే సి విద్యాధరి, కడా పిడి వికాస్ మర్మత్, పలమనేరు ఎం ఎల్ ఏ ఎన్. అమరనాథ్ రెడ్డి, ఏ పి ఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం నాయుడు, జిల్లా అధికారులు, కుప్పం ఆర్డీవో శ్రీనివాసులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.
కార్యక్రమం అనంతరం . .
సభా వేదిక సమీపం లో కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ మరియు ఆంధ్ర ప్రదేశ్ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కుప్పం ప్రకృతి దర్శిని వాహనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించి కుప్పం ప్రకృతిదర్శిని బ్రౌచర్ ను ఆవిష్కరించారులి
కుప్పం పురపాలక సంఘం ఏర్పాటు చేసిన %ఖిఎ-ఎష్టు% రథం ను పరిశీలించారు. బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి మరియు పరిశోధనా సంస్థ, కుప్పం ప్రాంత అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్యాన్సర్ వ్యాధి అవగాహన మరియు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరానికి సంబంధించిన కార్యక్రమంలో భాగంగా సంచార స్క్రీనింగ్ వాహనాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రారంభించారు.

# అనారోగ్య సమస్యతో బాధపడుతున్న స్మితా సబర్వాల్..

తెలంగాణ: సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ స్మితా సబర్వాల్ చేసిన పోస్ట్ ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. జీవితంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నానని.. ఇప్పుడిప్పుడే నెమ్మదిగా వాటి నుంచి కోలుకుంటున్నాను అంటూ ఆమె చేసిన పోస్ట్ వైరల్‌గా మారింది. ఇదిలా ఉంటే స్మితా సబర్వాల్ ఆరు నెలలు అనగా సెప్టెంబర్ 1 నుంచి 2026 జనవరి 31 వరకు సెలవు తీసుకున్నారు. చైల్డ్ కేర్ లీవ్ తీసుకుంటున్నట్లు ప్రకటించారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీ కోసం..

సీనియర్ ఐఏఎస్ అధికారిణి స్మితా సబర్వాల్ గురించి రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వంలో స్మితా సబర్వాల్ కు అద్భుతమైన పరిపాలనా అవకాశం లభించింది. తన పనితీరుతో ఎంతో గుర్తింపు తెచ్చుకున్నారు. విధి నిర్వహణలోనే కాక సోషల్ మీడియాలో కూడా ఆమె చాలా యాక్టీవ్‌గా ఉంటారు. అప్పుడప్పుడు వివాదాస్పద వ్యాఖ్యలు, బోల్డ్ స్టేట్‌మెంట్స్ పోస్ట్ చేస్తూ.. వార్తల్లో నిలుస్తుంటారు. ఇక తాజాగా మరోసారి స్మితా సబర్వాల్ పేరు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. కారణం ఆమె చేసిన ఓ పోస్ట్.

తాజాగా స్మితా సబర్వాల్ ఎక్స్ వేదికగా ఒక ఆసక్తికర పోస్ట్ చేశారు. కొన్ని గడ్డు పరిస్థితులను ఎదుర్కొన్నానని.. కానీ ప్రస్తుతం తాను వాటి నుంచి నెమ్మదిగా బయటపడగలుగుతున్నాను అంటూ చెప్పుకొచ్చారు. తన పోస్ట్‌లో స్మితా సబర్వాల్.. 'కొన్ని సార్లు మన జీవితాల్లో చాలా ప్రశాంతంగా ఉన్న సమయాలు.. మనకు చాలా గట్టి సమాధానాలు చెబుతాయి. నా వ్యక్తిగత విషయాలకు వస్తే.. అనారోగ్య సమస్య వెలుగులోకి వచ్చింది. మెదడుకు రక్తాన్ని సరఫరా చేసే ప్రధాన రక్తనాళమైన కశేరుక ధమనిలో చీలిక వచ్చిందని తెలిసి నా ప్రపంచం ఒక్కసారిగా షేక్ అయ్యింది. ఈ బాధాకరమైన విషయాల నుంచి నెమ్మదిగా కోలుకుంటున్నాను. చాలా కష్టంగా ఉన్నప్పటికీ... నేను కోలుకుంటు న్నాను. ప్రతిరోజు ఎంతో కొంత మనో ధైర్యాన్ని



అలవర్చుకుంటున్నాను' అని ట్వీట్ చేశారు. ప్రస్తుతం ఈపోస్ట్ నెట్టింట తెగ వైరలవుతుంది.

ఈ పోస్ట్ చూసిన నెటిజనులు.. మీకు ఏం జరిగిందో మాకు తెలియదు కానీ.. మీరు మాత్రం త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నాము మేడం అంటూ కామెంట్స్ చేస్తున్నారు. వారందరికి స్మితా సబర్వాల్ ధన్యవాదాలు తెలిపారు. ప్రస్తుతం స్మితా సబర్వాల్ వెకేషన్ కోసం విదేశాలకు వెళ్లినట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉంటే స్మితా సబర్వాల్ లాంగ్ లీవ్ పెట్టిన సంగతి తెలిసిందే.

వచ్చే నెల అనగా సెప్టెంబర్ 1వ తేదీ నుంచి వచ్చే ఏడాది అంటే 2026, జనవరి 31వ తేదీ వరకు ఆమె ఆరు నెలలు సెలవులు తీసుకున్నారు. ప్రస్తుతం స్మితా సబర్వాల్ స్టేట్ ఫైనాన్స్ కమిషన్ మెంబర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఈ ఆరు నెలలు ఆమె చైల్డ్ కేర్ లీవ్ తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇదిలా ఉంటే స్మితా సబర్వాల్‌కు వచ్చిన అనారోగ్య సమస్య ఏంటి.. దాని లక్షణాలు ఎలా ఉంటాయి..

## తెలంగాణకు మరో కొత్త రైల్వే ప్రాజెక్ట్..

తెలంగాణ: తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం భారీ శుభవార్త చెప్పింది. రాష్ట్రానికి కొత్త రైల్వే ప్రాజెక్ట్‌ను మంజూరు చేసింది. దీని నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సుమారు 5 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు కేటాయించ నుంది. ఈ రైల్వే లైన్‌కు మరో ప్రాముఖ్యత కూడా ఉంది. రాష్ట్రం నుంచి మొదటిసారిగా 4లైన్ల ఇంటర్ స్టేట్ రైలు మార్గంగా ఇది నిలవనుంది. ప్రధాని మోదీ అధ్యక్షతన బుధవారం ఢిల్లీలో జరిగిన కేంద్ర మంత్రి వర్గం సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ సహా ఐదు రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చేలా.. రూ.12,328 కోట్ల విలువైన 4 కొత్త రైల్వే ప్రాజెక్ట్‌లకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.



కేంద్రం ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల్లో తెలంగాణకు సంబంధించి సికింద్రాబాద్–వాడి మార్గం కూడా ఉంది. ఈ రెండు ప్రాంతాల మధ్య మల్టీ ట్రాకింగ్ నిర్మించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. రానున్న 5 సంవత్సరాల్లో ఈ ప్రాజెక్ట్‌ను పూర్తి చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. రూ.5,102 కోట్లతో ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేపట్టనున్నారు. వచ్చే సంవత్సరం అనగా 2026 కేంద్ర బడ్జెట్‌లో దీనికి నిధులు కేటాయించనున్నారు. మరో ఐదు సంవత్సరాల్లో దీన్ని పూర్తి చేయాలని కేంద్రం భావిస్తుంది.

ప్రస్తుతం సికింద్రాబాద్(సనత్‌నగర్)–వాడి మధ్య డబుల్ ట్రాక్ ఉంది. కేంద్రం తీసుకున్న నిర్ణయంతో 3, 4వ మార్గం పనులు మొదలుపెట్టనున్నారు. ఇది పూర్తయ్యి అందుబాటులోకి వస్తే.. తెలంగాణ నుంచి ముంబై ప్రయాణించే రైళ్లు వేగంగా గమ్యస్థానాలకు చేరడమే కాక.. మరికొన్ని కొత్త రైళ్లు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది అంటున్నారు. సికింద్రాబాద్–వాడి మార్గం ఎక్కువ రద్దీ ఉండే రూట్లలో ఒకటి. ఈ మార్గంలో సికింద్రాబాద్ నుంచి పుణెకు వెళ్లే శతాబ్ది ఎక్స్‌ప్రెస్‌తో పాటుగా.. ముంబై వెళ్లే హుస్సేన్‌సాగర్, ఎల్‌టీటీ ముంబయి వంటి ట్రైన్స్ వికారాబాద్–వాడి మార్గంలో ప్రయాణాలు సాగిస్తుంటాయి.

ఈ మార్గం కిటకిటలాడుతూ ఉంటుంది. ఇక ఈ రూట్లో.. ఎక్కువ సిమెంట్ ఇండస్ట్రీ లున్నాయి. అలానే ఈ మార్గంలో వేర్వేరు ప్రాంతాలకు సిమెంట్, స్టీల్‌తో పాటుగా వ్యవసాయ ఉత్పత్తులు కూడా రవాణా అవుతుంటాయి. ఈ రూట్ మొత్తం మీద 173 కి.మీ. మేర నాలుగు లైన్లుగా చేయనున్నారు. కర్ణాటకలో 49 కిమీ, తెలంగాణలో 124 ఉంది. ఇది అందుబాటు లోకి వస్తే.. రద్దీ తగ్గడమే కాక మరిన్ని కొత్త రైళ్ల సంఖ్య పెరుగుతుంది అంటున్నారు. రైల్వేల అభివృద్ధి విషయం లో మోదీ సర్కార్ అన్ని విధాలుగా సహకరిస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.

## బిగ్‌బాస్ కంటెస్టెంట్ లోబోకు జైలు శిక్ష..

జనగామ: ఏడేళ్ల నాటి కేసులో టీవీ నటుడు, బిగ్‌బాస్ కంటెస్టెంట్, యాంకర్ లోబోకు గట్టి షాక్ తగిలింది. అతడికి ఏడాది జైలు శిక్ష విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించింది. అలానే రూ.12,500లు జరిమానా కూడా విధించింది. ఇంతకు ఏ కేసులో కోర్టు లోబోకు జైలు శిక్ష విధించింది అంటే.. ఏడు సంవత్సరాల క్రితం జరిగిన ఓ యాక్సిడెంట్ కేసులో ఈ తీర్పు వెల్లడయ్యింది. తన కారులో వరంగల్ నుంచి హైదరాబాద్ వస్తున్న లోబో.. రఘునాథపల్లి మండలం వద్ద ఓ ఆటోను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఇద్దరు మరణించగా.. కొందరికి గాయాలయ్యాయి. నాడు నమోదైన కేసులో తాజాగా లోబోకు కోర్టు శిక్ష విధించింది. రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మరణించడమే కాక మరికొందరు గాయపడటానికి కారణమైన లోబోకు జనగామ కోర్టు సంవత్సరం జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించింది.



జనగామ జిల్లా రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐలు తెలిపిన వివరాల ప్రకారం.. ఏడు సంవత్సరాల క్రితం అనగా.. 2018, మే 21న లోబో ఓ టీవీ ఛానల్ కార్యక్రమం కోసం వీడియో షూట్ చేయడానికి గాను.. తన టీమ్‌తో కలిసి వరంగల్ జిల్లాలోని లక్నవరం, భద్రకాళి చెరువు, రామప్ప, వేయిస్తంభాల ఆలయం వంటి ప్రాంతాల్లో పర్యటించారు. ఆ తర్వాత వరంగల్ నుంచి హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణం అయ్యారు. ఈ సమయంలో లోబోనే స్వయంగా కారు నడిపారు. ఈక్రమంలో లోబో కారు డ్రైవ్ చేస్తూ హైదరాబాద్‌కు వస్తుండగా.. రఘునాథపల్లి మండలం నిడిగొండ వద్ద యాక్సిడెంట్ జరిగింది. లోబో తన కారుకు ఎదురుగా వచ్చిన ఓ ఆటోను ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న వారిలో మేడె కుమార్, పెంబర్తి మణెమ్మలు అనే ఇద్దరు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. వారిని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూనే చనిపోయారు. అలానే ఈ ప్రమాదంలో ఆటోలో ఉన్న మరి కొందరికి గాయాలయ్యాయి. ఈ ఘటనలో లోబో, అతడి టీమ్ ప్రయాణిస్తున్న కారు కూడా బోల్తా పడింది. దీంతో వారికి కూడా స్వల్ప గాయాలయ్యాయి.

ఈప్రమాదం గురించి మృతుల కుటుంబ సభ్యుల పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో అప్పటి రఘునాథపల్లి పోలీసులు లోబోపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో తాజాగా జనగామ కోర్టు తీర్పు వెల్లడించింది. యాక్సిడెంట్ చేసి ఇద్దరి మృతికి కారణమైనందుకు గాను లోబోకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.12,500 జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెల్లడించిందని.. పోలీసులు తెలిపారు. మరి దీనిపై లోబో రియాక్షన్ ఎలా ఉంటుందో చూడాలి.

## సెప్టెంబర్ 1న రేషన్ షాపులు బంద్

తెలంగాణ: రేషన్ డీలర్లు ప్రభుత్వానికి షాక్ ఇచ్చేందుకు రెడీ అయ్యారు. సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రంలో రేషన్ షాపులు బంద్ చేయనున్నట్లు ప్రకటించారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ డీలర్లు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రభుత్వం తమ సమస్యపై స్పందించకపోతే సెప్టెంబర్ 4న అసెంబ్లీని ముట్టడిస్తామని డీలర్లు



హెచ్చరించారు. ఐదు నెలలుగా కమీషన్ బకాయిలు చెల్లించలేదని తెలిపారు. మరి దీనిపై ప్రభుత్వం ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ తర్వాత.. వచ్చే నెల అనగా సెప్టెంబర్ 1 నుంచి మళ్లీ రేషన్ పంపిణీ మొదలు కావాల్సి ఉంది. దీనికి మరో రెండు రోజులు సమయం మాత్రమే ఉండగా.. చివరి నిమిషంలో రేషన్ డీలర్లు ఊహించని షాకిచ్చారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేస్తామని తెలిపారు. ఈ మేరకు రేషన్ డీలర్లు ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేశారు. అసలేం జరిగింది.. ఎందుకు రేషన్ డీలర్లు ఇలాంటి నిర్ణయం తీసుకున్నారంటే.. పెండింగ్ బకాయిల విడుదల కోసం రేషన్ డీలర్లు పోరు బాట పట్టారు. దీనిలో భాగంగా సెప్టెంబర్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాలు బంద్ చేస్తామని తెలిపారు. సెప్టెంబర్ 1 నుంచి రేషన్ బియ్యం పంపిణీ చేసేది లేదని తేల్చి చెప్పారు. బియ్యం పంపిణీ కమీషన్ బకాయిల విడుదల గురించి ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా లాభం లేకుండా పోతుందని.. ఈ సమస్య పరిష్కారం కోసమే తాము సెప్టెంబర్ 1 నుంచి రేషన్ షాపులు బంద్ చేయబోతున్నట్లు ప్రకటించారు. రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను తక్షణమే రిలీజ్ చేయాలని కోరుతూ.. గురువారం నాడు రేషన్ డీలర్లు.. రాష్ట్ర పౌరసరఫరాల భవన్ ఎదుట నిరసన తెలిపారు. సెప్టెంబర్ 1న రేషన్ దుకాణాల బంద్ గురించి వారు ప్రకటన చేశారు. అలానే వారి ఆందోళనకు సంబంధించిన కార్యాచర ణను కూడా ఈ సందర్భంగా వెల్లడించారు. బకాయిల విడుదల విషయంలో ప్రభుత్వం స్పందించక పోతే.. సెప్టెంబర్ 4వ తేదీన రేషన్ డీలర్లంతా అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు. అలానే రేషన్ బియ్యం పంపిణీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ.. ఇప్పటికే తాము అన్ని జిల్లాల కలెక్టర్లకు, సివిల్ సప్లై అధికారులకు వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి.. ప్రభుత్వం రేషన్ డీలర్లకు సుమారు ఐదు నెలల కమీషన్ బకాయిలు చెల్లించకుండా పెండింగ్‌లో పెట్టింది. ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రేషన్ బియ్యం పంపిణీకి సంబంధించి డీలర్లకు కమిషన్ బకాయిలను చెల్లించలేదు. అలానే జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డుదారు లందరికి ఒకేసారి 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ చేసిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించిన కమీషన్ కూడా చెల్లించలేదని డీలర్లు తెలిపారు. అంతకు ముందు రెండు నెలల కమీషన్ కూడా చెల్లించ లేదన్నారు. దీనికి సంబంధించి నెలకు రూ.25 కోట్ల చొప్పున.. 5 నెలలకు కలిపి 125 కోట్ల రూపాయల బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. ఈ పెండింగ్ బకాయిలను చెల్లిస్తేనే.. వచ్చే నెల రేషన్ పంపిణీ చేస్తామని తెలిపారు. మరి ప్రభుత్వం వీరి డిమాండ్ మీద ఎలా స్పందిస్తుందో చూడాలి.

# సహస్ర హత్య కేసు నిందితుడిలో భిన్నకోణం

కూకట్‌పల్లి: సంచలనం సృష్టించిన పదేళ్ల బాలిక సహస్ర హత్య కేసులో రోజులు గడుస్తున్న కొద్ది విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. బ్యాట్ దొంగతనానికి వెళ్లిన బాలుడు.. తనను చూసిందనే కారణంతో అత్యంత దారుణంగా చిన్నారి సహస్రను హత్య చేయడం సంచలనంగా మారింది. ఈ కేసులో అనేక చిక్కుముడులు ఉన్నాయి. వాటన్నింటికి సమాధానాలు రాబట్టడం కోసం పోలీసులు నిందితుడిని కస్టడీకి ఇవ్వాల్సిందిగా కోరుతున్నారు. అలానే బాలిక హత్య జరిగిన రోజు నిందితుడు కుందేలుకు అనారోగ్యంగా ఉందని హడావుడి చేశాడని.. దాని గురించి కూడా పూర్తి వివరాలు తెలియాల్సి ఉందంటున్నారు పోలీసులు.

పదో తరగతి చదివే బాలుడు పదేళ్ల బాలికను అత్యంత దారుణం హత్య చేయడం సంచలనంగా నిలిచింది. బ్యాట్ దొంగతనం కోసం వెళ్లిన నిందితుడిని బాలిక చూడటంతో.. అతడు ఇంతటి దారుణానికి తెగించాడు. తన దగ్గర ఉన్న కత్తితో సహస్ర మీద విచక్షణారహితంగా పొడిచి హత్య చేశాడు. నేరం చేసిన తర్వాత నిందితుడు తన మీద అనుమానం రాకుండా పోలీసులను తప్పుదోవ పట్టించేందుకు గట్టిగానే ప్రయత్నించాడు. ఎట్టకేలకు నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు అతడిని జువైనల్ హోమ్‌కు తరలించారు. ప్రస్తుతం కేసును దర్యాప్తు చేస్తున్నారు.

ఇక పోలీసుల విచారణలో ఈ కేసుకు సంబంధించి కీలక అంశాలు వెలుగులోకి వస్తున్నాయి. బాలుడిలోని విభిన్న కోణం పోలీసులను ఆశ్చర్యపరుస్తోంది. తాను పెంచుకుంటున్న కుందేలు మీద జాలి చూపిన నిందితుడు.. పదేళ్ల సహస్ర మీద మాత్రం విచక్షణారహితంగా దాడి చేసి హత్య చేశాడు. నిందితుడు పెంచుకుంటున్న కుందేలు సహస్ర హత్య జరిగిన రోజే చనిపోయిందని పోలీసులు గుర్తించారు. సహస్రను హత్య చేసిన తర్వాత నిందితుడు తన కుందేలుకు అనారోగ్యంగా ఉందంటూ హడావుడి చేసినట్లు పోలీసులు వెల్లడించారు. దీనిపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఆర్థిక కష్టాల్లో ఉన్న తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేకనే.. బ్యాట్ దొంగతనం చేయాలని భావించినట్లు చెప్పుకొచ్చిన నిందితుడికి.. కుందేలును పెంచడానికి మాత్రం డబ్బులు ఎక్కడ నుంచి వచ్చాయి అనే



కోణంలో పోలీసులు ఆరా తీస్తున్నారు. కుందేలుకు ఆరోగ్యం బాగాలేదని హడావుడి చేసిన నిందితుడు.. దాన్ని ఏ డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లాడు.. చనిపోయిన తర్వాత కుందేలును ఎక్కడ పాతిపెట్టాడు అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టే పనిలో ఉన్నారు.

స్కూల్లో తోటి విద్యార్థులు తనను బాడీ షేమింగ్ చేసేవారని చెప్పిన నిందితుడు.. స్కూల్‌కి వెళ్లకుండ ఇంటి వద్దనే ఉంటూ.. యూట్యూబ్‌లో క్రైమ్ స్టోరీస్, వెబ్ సిరీస్‌లు చూస్తుండేవాడని విచారణలో వెల్లడించాడని పోలీసులు తెలిపారు. అయితే నిందితుడికి స్మార్ట్ ఫోన్ ఎక్కడిది.. అతడి వద్దకు ఎలా వచ్చింది.. కొనుగోలు చేస్తే.. అందుకు అవసరమైన డబ్బులు ఎవరిచ్చారు.. ఎక్కడైనా దొంగతనం చేశాడా అనే కోణంలో దర్యాప్తు చేయాలని నిర్ణయించుకున్న పోలీసులు నిందితుడిని కస్టడీకి కోరుతున్నట్లు వెల్లడించారు. విచారణలో మరిన్ని అంశాలు వెలుగులోకి వస్తాయంటున్నారు.

బాలిక తండ్రి మాట్లాడుతూ.. నిందితుడిని వదిలి పెట్టవద్దని.. అతడు మైనర్ కాదని.. క్రిమినల్ మైండ్‌తో నేరాలు చేసే అంశంలో ఆరితేరాడని.. అతడిని ఉరి తీస్తేనే.. తమ బిడ్డ సహస్ర ఆత్మకు శాంతి చేకూరుతుందని.. అలానే తమకు న్యాయం జరుగుతుందని డిమాండ్ చేశారు. అలానే నిందితుడు తల్లిదండ్రులకు కూడా దీనిలో భాగస్వామ్యం ఉందని వారు ఆరోపించిన సంగతి తెలిసిందే.



## 20 కి.మీ. మేర నిలిచిన వాహనాలు

తెలంగాణ: పలు జిల్లాలను కుండపోత వానలు అతలాకుతలం చేశాయి. గంటల తరబడి ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి చాలా ప్రాంతాలు జలదిగ్బంధంలోకి వెళ్లాయి. లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇండ్లు, పొలాలు పూర్తిగా మునిగిపోయాయి. రోడ్ల మీదకు తీవ్ర స్థాయిలో వరద నీరు చేరడంతో చాలా చోట్ల రహదారులు దారుణంగా దెబ్బతిన్నాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు కుంగిపోగా.. మరి కొన్ని చోట్ల కొట్టుకుపోయాయి. ఈక్రమంలో ఓ చోట రోడ్డు బాగా దెబ్బతినడంతో.. భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. సుమారు 20 కిమీ మేర వాహనాలు నిలిచిపోయాయి. ఆ వివరాలు..

కామారెడ్డి జిల్లాల్లో గత రెండు రోజులుగా కురిసిన కుండపోత వానకు నేషనల్ హైవే 44 బాగా దెబ్బతిన్నది. దీంతో ఈ మార్గంలో పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. ఎంతలా అంటే.. సదాశివ నగర్ నుంచి పొందుర్తి వరకు.. సుమారు 20 కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడివి అక్కడ నిలిపోయాయి. ఈక్రమంలో నిజామాబాద్ నుంచి హైదరాబాద్ వెళ్లే మార్గం పూర్తిగా బ్లాక్ అయింది. అలానే క్యాసంపల్లి వద్ద హైవే కుంగిపోయింది. దీంతో ఈ రూట్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

ఈక్రమంలో అధికారులు ప్రయాణికులకు కీలక అలర్ట్ జారీ చేశారు. కామారెడ్డి నుండి హైదరాబాద్ వైపు వెళ్లాల్సిన వారు తాత్కాలికంగా ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని.. లేదా వేరే మార్గాల ద్వారా హైదరాబాద్ చేరుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో కూడా హైవే ఎక్కవద్దన్నారు.

కామారెడ్డిలో రెండు రోజుల క్రితం అనగా మంగళవారం రాత్రి నుంచి మరుసటి రోజు అనగా బుధవారం సాయంత్రం వరకు కుండపోత వాన కురిసింది. గంటల తరబడి ఏమాత్రం గ్యాప్ లేకుండా వాన కురవడంతో.. కామారెడ్డిలోని వాగులు, వంకలు పొంగిపొర్లాయి. భిక్కనూర్ మండలం జంగంపల్లి వద్ద భారీ వరద వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీనికి తోడు.. రోడ్డు మధ్యలో.. సుమారు 20 అడుగుల వెడల్పుతో పెద్ద గుంత ఏర్పడింది. దీంతో వాహనదారులు అటు వెనక్కి వెళ్లలేక, ఇటు ముందుకు కదిలే మార్గం లేక.. గంటల కొద్ది రోడ్డు మీద పడిగాపులు కాస్తు నరకం చూశారు.

నిజామాబాద్ జిల్లా, ఇందల్వాయి గేటు వద్ద భారీ వరద వల్ల.. ఎన్‌హెచ్ 44పై వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. బీబీపేట–కామారెడ్డి , హైదరాబాద్–బోధన్ మార్గాల్లో.. రోడ్లు, హైలెవల్ వంతెనలు కొట్టుకుపోయాయి. ఇదిలా ఉంటే పోచారం వరద ఉద్ధృతికి మెదక్ జిల్లాలోని జాతీయ రహదారి కోతకు గురవ్వడంతో.. కామారెడ్డి–మెదక్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ప్రస్తుతం పోచారం ప్రాజెక్టు వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ముంపు ప్రభావిత ప్రాంతాల్లో ఆర్మీ అధికారులు సహాయక చర్యలు చేపడుతున్నారు.

## ఆ జిల్లాలకు వెళ్లే 98 బస్సులు రద్దు



తెలంగాణ: గత మూడు రోజులుగా తెలంగాణలో కుండపోత వానలు కురుస్తున్నాయి. మరీ ముఖ్యంగా నిజామాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, మెదక్ జిల్లాల్లో వానలు దంచికొట్టాయి. రోడ్లు చెరువులను తలపించాయి. ఇళ్లు, పంటపొలాలు మునిగిపోయాయి. ఇక రహదారుల పరిస్థితి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. భారీ వర్షాలు, వరదల వల్ల చాలా ప్రాంతాల్లో రోడ్లు కొట్టుకుపోయాయి. చాలా మార్గాల్లో రోడ్లను మూసివేశారు. బస్సులను రద్దు చేశారు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి జిల్లాలకు వెళ్లే వారికి అధికారులు కీలక అలర్ట్ జారీ చేశారు. ఆ రెండు జిల్లాలకు వెళ్లే 98 బస్సులను రద్దు చేశారు. ప్రయాణికులకు కీలక అలర్ట్ జారీ చేశారు. హైదరాబాద్ మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ నుంచి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాలకు వెళ్లే 98 బస్సులను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దీనిలో భాగంగా హైదరాబాద్ నుంచి కామారెడ్డి మీదుగా నిజామాబాద్‌కు వెళ్లే 89 బస్సులను రద్దు చేసినట్లు అధికారులు ప్రకటించారు.

హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్‌కు వెళ్లే 9 ఆర్టీసీ బస్సులను కూడా అధికారులు రద్దు చేశారు. చరిత్రలో కనీవిని ఎరుగని రీతిలో కామారెడ్డిలో రెండు రోజుల్లోనే రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. ఈ కుండపోత వాన వల్ల లోతట్టు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. బ్రిడ్జీలు కూలిపోయాయి.. కల్వర్టులు కొట్టుకుపోయాయి. వాగులు, వంకలు పొంగి పోర్లాయి. భారీ స్థాయిలో వరద నీరు రోడ్ల మీదకు చేరడంతో.. చాలా ప్రాంతాల్లో ఊళ్లకు ఊళ్లే జలదిగ్బంధమయ్యాయి. రోడ్లు కొట్టుకుపోయి.. వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి.. ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారు. పలు ప్రాంతాల్లో గంటలకొద్దీ ట్రాఫిక్ స్తంభించిపోయింది. రాష్ట్రంలో ఈ మూడు రోజుల వ్యవధిలో కురిసిన భారీ వర్షాల వల్ల.. ఇప్పటి వరకు 794 సమస్యాత్మక రోడ్లను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అలానే పలు జిల్లాల్లో మొత్తం 1039 కి.మీ మేర రోడ్లు దెబ్బతిన్నాయని ఆర్ అండ్ బీ శాఖ ఓ నివేదిక విడుదల చేసింది. వీటి పునరుద్ధరణకు భారీ మొత్తం ఖర్చువుతుందని అంచనా వేస్తున్నారు.



## సుగాలి ప్రీతి కేసులో సాక్ష్యాలు తారుమారు చేశారు..

ఏపీ: సుగాలి ప్రీతి కేసులో తాను చేసిన పోరాటాన్ని మర్చిపోవడం బాధకరం అన్నారు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ . సుగాలి ప్రీతి కేసులో తన పరిస్థితి పండ్లున్న చెట్టుకు రాళ్ల దెబ్బలా మారిందని వ్యాఖ్యానించారు. చేయూతను ఇచ్చిన వారిని తిట్టడం బాధాకరం అంటూ సుగాలి ప్రీతి తల్లి పార్వతి వ్యాఖ్యలపై విశాఖపట్నంలో జరుగుతున్న జనసేన పార్టీ సేనతో సేనాని కార్యక్రమంలో స్పందించారు. తాను గత ప్రభుత్వ హయాంలో సుగాలి ప్రీతి కేసుపై చేసిన పోరాటాన్ని గుర్తు చేసే ప్రయత్నం చేశారు.

'గత ప్రభుత్వ హయాంలో ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తికి ఎదురు మాట్లాడే ధైర్యం కూడా ఎవరికీ లేదు. ఒక మాజీ ముఖ్యమంత్రిని అరెస్టు చేస్తే కనీసం రోడ్ల మీదకు రావడానికి ఎవరూ సాహసించని పరిస్థితి. అలాంటి సమయంలో ఆ తల్లి ఆవేదన చూసి లక్షల మందితో కర్నూలు నడిబొడ్డుకు వెళ్లి బలంగా గళం వినిపించాను. ఆ పోరాట ఫలితంగా ఆ కేసును సీబీఐకి అప్పగిస్తూ అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకొంది. చట్టప్రకారం వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన పరిహారాలు అందాయి. కర్నూలుకు 9 కిలోమీటర్ల దూరంలో దిన్నెదేవరపాడులో ఐదు ఎకరాల వ్యవసాయ భూమి ఇచ్చారు. అక్కడ ఎకరం విలువ సుమారు రూ.2 కోట్ల వరకూ మార్కెట్ విలువ ఉంటుందని అంటున్నారు. కర్నూలు నగరంలో భాగమైన కల్లూరు దగ్గర 5 సెంట్ల ఇంటి స్థలం, సుగాలీ ప్రీతి తండ్రికి రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగం ఇచ్చారు. రాజకీయపరంగా మనం తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితమే ఇది' అన్నారు పవన్ కళ్యాణ్

'గత ప్రభుత్వం కేసును సీబీఐకి అప్పగిస్తూ జీవో జారీ చేసింది.. లెటర్ ఇచ్చి లాకర్‌లో పెట్టింది. నేను ఉపముఖ్యమంత్రి అయ్యాక సుగాలి ప్రీతి కేసుపై సీఐడీ ఛీఫ్ తో మాట్లాడి త్వరగా న్యాయం చేయాలని సూచించాను. డీజీపీ గారితో, హెూంమంత్రి గారితో మాట్లాడాను. సీఐడీ విచారణ చేపట్టిన తర్వాత తేలిన అంశం.. అనుమానితుల డీఎన్ఏలు సరిపోలడం లేదు.. సాక్ష్యాలు తారుమారు చేశారు. గత ఐదేళ్లలో లా అండ్ ఆర్డర్ దారుణంగా దిగజారింది. అలాంటి పరిస్థితులు ప్రక్షాళన చేసే బాధ్యతను కూటమి ప్రభుత్వం భుజాన వేసుకుంది. గత ప్రభుత్వం చేసిన తప్పుల కారణంగానే కేసు విచారణకు ఇబ్బందులు కలుగుతున్నాయి. నా వరకు నేను సుగాలి ప్రీతి కేసులో దోషులకు శిక్ష పడాలి అని త్రికరణశుద్ధిగా కోరుకుంటున్నాను. ఇది ఒక్క సుగాలి ప్రీతి కేసుకు సంబంధించిన అంశం కాదు. బాలికల భద్రతకు సంబంధించిన అంశం' అన్నారు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్.

## రన్నింగ్ బస్సులో మంటలు..



విశాఖపట్నం: గురువారం రెండు వేర్వేరు అగ్నిప్రమాదాలు చోటుచేసుకున్నాయి. కూర్మంపాలెం నుండి విజయనగరం వెళ్తున్న ఆర్టీసీ బస్సు శాంతిపురం జంక్షన్ వద్ద మంటల్లో చిక్కుకుంది. డ్రైవర్, కండక్టర్ అప్రమత్తతతో ప్రయాణికులందరూ సురక్షితంగా బయటపడ్డారు. మరో ఘటనలో, సింధియా హిమా చల్‌నగర్ ప్రాంతంలో పది రోజులుగా నిలిపి ఉంచిన కారు ఒక్కసారిగా దగ్ధమైంది. ఈ ప్రమాదాల లో ఎటువంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. కారణాలు తెలియాల్సి ఉంది. నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతి పురం జంక్షన్ దగ్గర ఓ పెట్రోల్ బంక్ ఎదురుగా ఆర్టీసీ రన్నింగ్ బస్సులో మంటలు చెలరేగాయి. బస్సులో నుంచి మంటలు రావడాన్ని వెనుక వస్తున్న ఆటో డ్రైవర్లు గమనించారు. వెంటనే డ్రైవర్ రమేష్‌ను అప్రమత్తం చేశారు.. ఆయన వెంటనే కండక్టర్ సాయికి విషయాన్ని చెప్పారు. డ్రైవర్ చాకచక్యంగా బస్సును అక్కడే రోడ్డుపై ఆపేశారు.. ఆ వెంటనే ప్రయాణికులు భయంతో బస్సులో నుంచి బయటకు పరుగులు తీశారు.. కొందరు బయటకు దూకేశారు.

అయితే ఈ ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 100మందికిపై పైగా ప్రయాణికులు ఉన్నట్లు కండక్టర్ చెబుతున్నారు. అక్కడ అందరూ చూస్తుండగానే నడిరోడ్డుపై బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ బస్సు కూర్మన్నపాలెం నుంచి విజయ నగరం వెళుతుండగా ఈ ఘటన జరిగింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ప్రమాదానికి కారణాలు ఏంటో తెలియాల్సి ఉంది. ఇంజిన్‌లో లోపంతో మంటలు చెలరేగాయా.. ఇతర కారణాలు ఏవైనా ఉన్నాయా అన్నది క్లారిటీ లేదు. మరోవైపు విశాఖపట్నం సింధియా హిమాచల్‌నగర్ ప్రాంతంలో.. పారిశ్రామిక ప్రాంతమైన జింక్ గేటు సమీపంలో కూడా కారు దగ్ధమైంది. గురువారం ఉదయం కారులో నుంచి మంటలు చెలరేగాయి. చూస్తుండగానే కారులో మంటలు వ్యాపించాయి.. అయితే కారులోని వారు వెంటనే అప్రమత్తమై బయటకు దూకేశారు. దీంతో వారు ప్రాణాలు దక్కించుకున్నారు. అందరూ చూస్తుండగానే కారు మొత్తం మంటలు చెలరేగాయి.. దీంతో స్థానికులు భయాందోళన చెందారు. వారు వెంటనే అలర్ట్ అయ్యారు ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా.. వాళ్లు వచ్చేసరికి కారు సగానికిపైగా దగ్ధమైంది. పోలీసులు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు.. ఈ ప్రమాదానికి కారణాలు తెలియాల్సి ఉంది.

# ఉల్లి రైతులకు ఊరట.. రూ.1,200కు కొనుగోలు..

ఏపీ: ఉల్లి రైతుల కోసం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు. క్వింటాకు రూ.1200 చొప్పున చెల్లించి వెంటనే ఉల్లి కొనుగోలు చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులు నష్టపోకుండా, వినియోగదారులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకోవాలని, ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో రైతు బజార్ల సంఖ్యను పెంచాలని, మార్కెట్ యార్డుల్లో ఆధునిక రైతు బజార్లు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు.

క్వింటాకు రూ.1200 చెల్లించి రైతుల నుంచి ఉల్లిని తక్షణమే కొనుగోలు చేయాలని అధికారుల్ని ఆదేశించారు. అమరావతిలోని సచివాలయంలో రైతుల నుంచి ఉల్లి కొనుగోళ్లపై గురువారం ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు.. ఉల్లి రైతుల పరిస్థితి, ఉల్లి ధరలపై ఆరా తీశారు. మహారా ష్ట్రలో ఉల్లి పంటను ఎక్కువగా సాగు చేయడం.. పంట దెబ్బతిన్న కారణంగా ధరల విషయంలో రైతులు ఇబ్బందిపడుతున్నారని అధికారులు సీఎంకు వివరించారు. 'వచ్చే పది రోజుల్లో 5 వేల మెట్రిక్ టన్నుల ఉల్లి పంట వచ్చే అవకాశం ఉంది' అని అధికారులు తెలిపారు.



ఇబ్బందుల్లో ఉన్న ఉల్లి రైతును ఆదుకునేందుకు చర్యలు చేపట్టాలన్నారు సీఎం చంద్రబాబు. ఉల్లి రైతులకు నష్టం వాటిల్లకూడదు. క్వింటా ఉల్లిని రూ. 1200 చొప్పున కొనుగోలు చేయండి. తక్షణం కొనుగోళ్లు ప్రారంభించాలి. మార్కెట్ ఇంటర్వెన్షన్ ఫండ్ నుంచి నష్టాన్ని భరించాలి. కమ్యూనిటీ హాళ్లల్లో అద్దెకు తీసుకుని ఆరబెట్టాలి. ఆరబెట్టిన ఉల్లిని రైతు బజార్లకు పంపిణీ చేయాలి. ఉల్లికి రేటు వచ్చేంత వరకూ కమ్యూనిటీ హాళ్లల్లో నిల్వ చేసుకునేందుకు రైతులకు అవకాశం కల్పించాలి. రైతు నష్టపోకూడదు.. వినియోగదారుడు ఇబ్బంది పడకూడదు. అన్ని పంటల ధరల స్థిరీకరణ కోసం వేర్ హౌసింగ్ సదుపాయం కల్పించాలి' అన్నారు చంద్రబాబు. 'రాష్ట్రంలోని రైతు బజార్ల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలి. ప్రస్తుతం ఉన్న రైతు బజార్ల సంఖ్యను పెంచాలి.. వీటిని 150 నుంచి 200 వరకూ చేసేలా ప్రణాళిక చేయాలి. రైతు బజార్లను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లాలి. మార్కెట్ యార్డుల్లోని 2-3 ఎకరాల భూమిని వినియోగించుకు ని కొత్తగా ఆధునిక రైతు బజార్లను ఏర్పాటు చేసేందు కు కార్యాచరణ చేపట్టాలి. మార్కెట్ యార్డుల్లో వేర్ హౌసింగ్, కోల్డ్ చైన్ లను కూడా ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేయండి. రైతులకు, వినియోగదారులకు ఉపయోగపడేలా మార్కెట్ యార్డు స్థలాలు వినియోగించాలి. ధరల నియంత్రణకు.. ద్రవ్యోల్బణం పెరగకుండా ఈ చర్యలు ఉపకరిస్తాయి' అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.

## సీనియర్ ఐఏఎస్ శ్రీలక్ష్మికి బిగ్ రిలీఫ్..

ఏపీ: సీనియర్ ఐఏఎస్ శ్రీలక్ష్మికి సుప్రీం కోర్టులో భారీ ఊరట దక్కింది. తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ఆర్డర్‌పై సుప్రీం కోర్టు స్టే విధించింది. ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మీ పేరును తొలగిస్తూ గతంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాలు ఇచ్చింది. అయితే తెలంగాణ హైకోర్టు ఆదేశాలను సీబీఐ అధికారులు సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. కేసులో మరోసారి వాదనలు విని నిర్ణయం వెలువరించాలని తెలంగాణ హైకోర్టుకు సుప్రీంకోర్టు సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో వాదనల అనంతరం ఇటీవల తెలంగాణ హైకోర్టు తీర్పు వెలువరించింది. శ్రీలక్ష్మీ పేరును తొలగించడం కుదరదని.. ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. తెలంగాణ హైకోర్టు తీర్పుపై శ్రీలక్ష్మీ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. విచారణ చేపట్టిన జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ కోటీశ్వర్‌సింగ్ ధర్మాసనం తెలంగాణ హైకోర్టు ఆదేశాలపై స్టే ఇస్తూ ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది.

ఐఏఎస్ వై శ్రీలక్ష్మి ఓబుళాపురం మైనింగ్ కేసులో సీబీఐ కోర్టును ఆశ్రయించారు. 2022 అక్టోబరులో ఆమె దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను సీబీఐ కోర్టు కొట్టేసింది. ఆమె వెంటనే ఈ తీర్పును తెలంగాణ హైకోర్టులో సవాల్ చేశారు.. రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌ను అనుమతించిన తెలంగాణ హైకోర్టు శ్రీలక్ష్మిని ఓబుళాపురం కేసు నుంచి తప్పిస్తూ తీర్పు ఇచ్చింది. ఆ వెంటనే సీబీఐ తెలంగాణ హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టును ఆశ్రయించారు. సీబీఐ వాదనలు వినకుండా ఉత్తర్వులు ఇవ్వడం సరికాదని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. ఇరుపక్షాల వాదనల్ని సుప్రీం కోర్టు



పరిగణలోకి తీసుకుని.. ఈ పిటిషన్‌పై వాదనలు వినాలని హైకోర్టుకు తెలిపింది. మూడు నెలల్లో తేల్చాలని సూచించింది.. అయితే ఈ కేసులో శ్రీలక్ష్మి పేరును తొలగించడం కుదరదని తేల్చింది. మళ్లీ శ్రీలక్ష్మి సుప్రీంకోర్టుకు వెళ్లి తెలంగాణ హైకోర్టు తీర్పుపై తాజాగా స్టే తెచ్చుకున్నారు. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో గాలి జనార్దన్ రెడ్డికి ఊరట లభించింది. తెలంగాణ హైకోర్టు ఆయనకు, ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్ రెడ్డి, రాజగోపాల్‌కు బెయిల్ మంజూరు చేసింది. నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో వీరికి విధించిన 7 ఏళ్ల జైలు శిక్షను హైకోర్టు కొట్టివేసింది. అయితే, దేశం విడిచి వెళ్లకూడదని, రూ.10 లక్షల పూచీకత్తు సమర్పించాలని షరతు విధించింది. దాదాపు 15 ఏళ్లుగా నడుస్తున్న ఓబుళాపురం మైనింగ్ కేసులో విచారణ జరగ్గా.. నాంపల్లి కోర్టు తీర్పు వెలువరించింది. బి.వి.శ్రీనివాస రెడ్డి, గాలి జనార్దన్ రెడ్డి, వి.డి. రాజగోపాల్, మెఫజ్ అలీఖాన్లకు ఏడేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధించింది. ప్రభుత్వ ఉద్యోగి అయిన రాజగోపాల్‌కు అదనంగా నాలుగు సంవత్సరాల జైలు శిక్ష, రూ.2 వేల జరిమానా విధించింది.



## సెప్టెంబర్ 1న పింఛన్ డబ్బులు ఇవ్వరు..

ఏపీ: ప్రభుత్వం దివ్యాంగుల పింఛన్లలో అనర్హులకు నోటీసులు జారీ చేసింది. అర్హులైన వారు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంది. సీఎస్ విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి, అర్హులందరికీ పింఛన్లు అందేలా చూడాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్నవారు వెంటనే అప్పీల్ చేసుకోవాలని, లేకుంటే పింఛన్ నిలిపివేస్తామని ప్రభుత్వం తెలిపింది. అప్పీల్ చేసుకున్నవారికి సెప్టెంబర్ 1న పింఛన్ అందుతుంది. చివరి తేదీ సమీపిస్తుండటంతో వెంటనే అప్పీల్ చేసుకోండి!

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దివ్యాంగుల కోటాలో పింఛన్ తీసుకుంటున్నవారిలో అనర్హులకు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. అయితే నోటీసులు జారీ చేసిన వారిలో అర్హత ఉంటే కనుక మరోసారి అప్పీల్ చేసుకునేందుకు అవకాశం కల్పించారు. ఈ మేరకు సీఎస్ విజయానంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. పింఛన్ల పంపిణీలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఆదేశించారు. ఎక్కడైనా ఫిర్యాదు వస్తే జిల్లా కలెక్టర్లే బాధ్యత వహించాలని సూచించారు. పింఛన్ల పంపిణీలో జిల్లా కలెక్టర్ల నుంచి మండల స్థాయి అధికారులు అందరూ పాల్గొనాలని విజయానంద్ అన్నారు. పింఛన్ల తనిఖీలో భాగంగా 1.35 లక్షల మందికి నోటీసులు ఇచ్చామని. వీరిలో.88,319 మంది ఎంపీడీవోలకు అప్పీలు చేసుకున్నారని.. ఇంకా 23 వేల మంది అప్పీలు చేసుకోలేదన్నారు. పింఛన్లకు సంబంధించిన సమస్యల్ని నెల రోజుల్లో పరిష్కరించాలని సీఎస్ ఆదేశించారు.

ఇదిలా ఉంటే దివ్యాంగుల కోటాలో పింఛన్ రద్దు నోటీసులు అందుకున్నవారు వెంటనే అప్పీల్ చేసుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది. ఇలా అప్పీల్ చేసుకున్నవారందరికి సెప్టెంబర్ 1న పింఛన్ అంజేస్తారు. ఎవరైతే అప్పీల్ చేసుకోరో వారి పింఛన్ నిలిపివేస్తారు. కాబట్టి నోటీసులు అందుకున్నవారు వెంటనే దగ్గరలోని ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్లు, మున్సిపాలిటీ పరిధిలో అధికారులకు అప్పీల్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఒకవేళ అప్పీల్ చేసుకోకపోతే సెప్టెంబర్ 1 నుంచి పింఛన్ నిలిపివేస్తారు. అయితే పింఛన్ రద్దు నోటీసులు అందుకున్న వారిలో ఇప్పటికి 80% అప్పీల్ చేసుకున్నారని.. మిగిలిన 20%మంది ఈ నెల 29-8-2025 సాయంత్రం లోపల అప్పీల్ చేసుకోవాలని సూచించారు. ఆఫ్‌లైన్‌లో అప్పీల్ చేసుకునేందుకు ఈ నెల 29 సాయంత్రం 5 గంటల వరకు అవకాశం ఉంది. అదే ఆన్‌లైన్‌లో అయితే ఈ నెల 30వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు సమయం ఉంది. ఈ విషయాన్ని గమనించి అప్పీల్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఏవైనా అనుమానాలు ఉంటే దగ్గరలోని సచివాలయంలో సంప్రదించాలి.. ఈ నెల 30లోగా అప్పీల్ చేసుకోవడం మర్చిపోవద్దు.

పింఛన్ రద్దు నోటీసులు అందుకున్న వారు ఎంపీడీవోకు అప్పీల్ చేసుకుంటూ ఒక లేఖ రాయాలి.. ఆధార్ కార్డు, రేషన్ కార్డు కాపీలు.. పింఛన్ రద్దు/పింఛన్ మార్పు నోటీసు.. సదరం సర్టిఫికేట్ (పాతది).. సదరం సర్టిఫికేట్ (కొత్తది) ఉండాలి. అలాగే పింఛన్ లబ్ధిదారులకు సంబంధించిన ఏవైనా హాస్పిటల్ చికిత్స పొందిన/పొందుతున్న డాక్యుమెంట్స్ ఏవైనా ఉంటే కూడా సమర్పించాలి. అప్పీల్ చేసుకున్నవారికి ఎంపీడీవో కు నోటీసు జారీ చేస్తారు. అప్పుడు పింఛన్ లబ్ధిదారులు మరొకసారి కొరకు హాజరవుతారు. అయితే ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. అప్పీల్ చేసుకున్నవారికి ప్రభుత్వం సెప్టెంబర్ 1న పింఛన్ ఇవ్వాలని నిర్ణయించింది. ఆ తర్వాతే ఉంటుందని చెబుతున్నారు. అలాగే దివ్యాంగుల కోటాలో నోటీసులు అందుకున్న వారిలో వితంతు పింఛన్‌కు అర్హులైన వారిని ఆ కేటగిరిలోకి మార్చేశారు.

## సమాధి కోసం ముందుగానే శ్మశానంలో స్థలం రిజర్వేషన్..

కడప: ఓ వింత ఆచారం నడుస్తోంది. భార్యాభర్తలు మరణించిన తర్వాత కూడా కలిసి ఉండాలనే ఉద్దేశంతో సమాధి స్థలాన్ని ముందుగానే రిజర్వ్ చేసుకుంటున్నారు. రిమ్స్ దగ్గర క్రైస్తవుల సమాధి తోటలో ఈ ఆచారం ఎక్కువగా కనిపిస్తోంది. భార్య చనిపోతే భర్త, భర్త చనిపోతే భార్య తమ సమాధి పక్కనే స్థలం రిజర్వ్ చేసుకుని బోర్డులు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఆసక్తికరమైన ఆచారం స్థానికంగా చర్చనీయాంశమైంది.

శ్మశానంలో రిజర్వేషన్ ఏంటి.. ఇదేదో వింతగా ఉందే అనుకుంటున్నారా.. అక్కడ శ్మశానంలో చనిపోయిన తర్వాత సమాధి కట్టేందుకు ముందుగానే స్థలం రిజర్వ్ చేసుకుంటున్నారట. ఇదేం విచిత్రం అనుకోకండి.. శ్మశానంలో ఇలా స్థలాన్ని ముందుగానే రిజర్వ్ చేసుకోవడం వెనుక ఓ కారణం కూడా ఉందట. కడపలో ఈ విభిన్నమైన పద్ధతిని పాటిస్తున్నారట. ఎంతో పవిత్రమైన భార్యాభర్తల బంధానికి గుర్తుగా.. మరణం తర్వాత కూడా పక్క, పక్కనే ఉండాలనే ఆకాంక్షతోనే ఇలా చేస్తున్నారట. అందుకే ముందుగానే సమాధికి అవసరమైన ఏర్పాట్లు చేసుకుంటున్నారట.కడపలోని రిమ్స్‌కు దగ్గరలో క్రైస్తవుల సమాధి తోట ఉంది. అక్కడ సమాధుల పక్కన అక్కడక్కడా రిజర్వ్ చేసినట్లుగా బోర్డుల్ని ఏర్పాటు చేశారు. రిజర్వేషన్ చేసినట్లుగా బోర్డుల్ని చూసిన కొందరు అసలు అక్కడ ఏం జరుగుతుందని ఆరా తీశారట. అప్పుడు ఈ ముందస్తు రిజర్వేషన్ అంశం తెలిసిందట. ఆ ప్రాంతంలో భర్త చనిపోతే భార్య శ్మశానంలో ముందుగానే భర్త సమాధి పక్కనే స్థలం రిజర్వ్ చేసుకుంటున్నారట. ఒకవేళ భార్య చనిపోతే భర్త కూడా ఇలాగే చేస్తున్నారట. ఇలా స్థలం రిజర్వేషన్ చేసుకున్న చోట బోర్డులు ఏర్పాటు చేస్తున్నారట. కడపలో ఇలా భార్యభర్తలు శ్మశానంలో వారి సమాధికి ముందుగానే అవసరమైన స్థలాన్ని ఇలా రిజర్వేష న్ చేసుకుంటున్నారట. మరణం తర్వాత కూడా ఇలా పక్క, పక్కనే సమాధులు ఉండేలా ముందే ఏర్పాట్లు చేసుకుంటున్నారట. ప్రతి రోజూ భార్యాభర్తలు గొడవలు పడి విడిపోయే ఈ కాలంలో కూడా.. ఇలా భార్యాభర్తలు చనిపోయిన తర్వాత కూడా కలిసి ఉండాలనే ఉద్దేశంతో పాటిస్తున్న ఈ పద్ధతి గురించి అందరూ చర్చించుకుంటున్నారు.

## ఎట్టకేలకు ప్రమోషన్లు దక్కాయి.. 20 ఏళ్ల కల నెరవేరింది..

ఏపీ: ప్రభుత్వం వైద్యారోగ్య శాఖలో 63 మంది అసోసియేట్ ప్రొఫెసర్లను ప్రొఫెసర్లుగా పదోన్నతి కల్పించింది, నిబంధనలను సడలించి తక్కువ అనుభవం ఉన్నా అవకాశం ఇచ్చింది. అలాగే పశు సంవర్ధక శాఖలో కూడా 17 మంది డిప్యూటీ డైరెక్టర్లకు జాయింట్ డైరెక్టర్లుగా పదోన్నతులు లభించాయి. వైద్యారోగ్య శాఖ అడ్మినిస్ట్రేషన్ వింగ్‌లో ఏడుగురు డిప్యూటీ డైరెక్టర్లకు జాయింట్ డైరెక్టర్లుగా ప్రమోషన్లు దక్కాయి. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేస్తున్న 63 మంది అసోసియేట్ ప్రొఫెసర్లకు ప్రొఫెసర్లుగా పదోన్నతి లభించింది. ప్రభుత్వం నిబంధనలను సడలించి, తక్కువ అనుభవం ఉన్నా పదోన్నతి కల్పించింది. వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ ఈ విషయాన్ని గురువారం తెలిపారు. మూడేళ్ల నిబంధనను సడలించి, ఒక ఏడాది అనుభవం ఉన్నా పదోన్నతికి అర్హులుగా పరిగణించారు. మొత్తం 11 క్లినికల్, 2 నాన్-క్లినికల్ విభాగాల్లో పదోన్నతుల కమిటీ సిఫార్సు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

ముఖ్యమంత్రి ఆమోదంతో ఎన్ఎంసీ నిబంధనల మేరకు 74 మందికి పదోన్నతి



కల్పించడానికి నిబంధనలు సడలిస్తే.. అందులో 63 మందికి ప్రమోషన్లు దక్కినట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. ప్రమోషన్లు దక్కిన వారు కొత్త, పాత ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పనిచేయడానికి ఒప్పుకోవడంతో పోస్టింగ్‌లు ఇచ్చినట్లు ప్రకటించారు. వైద్యారోగ్య శాఖలో 11 నుంచి 20 ఏళ్లుగా ప్రమోషన్ల కోసం ఎదురు చూస్తున్న ఏడుగురికి, డ్రగ్ కంట్రోల్ విభాగంలో ఇద్దరికి జేడీలుగా పదోన్నతి కల్పించామన్నారు. చాలా కాలంగా ఎదురు చూస్తున్నవారికి కూడా ప్రమోషనల్లు దక్కాయి. పశు సంవర్ధక శాఖలో ఈ ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. 17 మంది డిప్యూటీ డైరెక్టర్లను (డీడీలు) జాయింట్ డైరెక్టర్లుగా (జేడీలు) ప్రమోషన్లు దక్కాయి. మరోవైపు ముగ్గురు అసిస్టెంట్ డైరెక్టర్లకు (ఏడీలు) డీడీలుగా తాత్కాలిక ప్రమోషన్ లభించింది. ఇంకా 30 మంది కి పైగా ఏడీలకు డీడీలుగా ప్రమోషన్లు కల్పించేందుకు ప్రభుత్వం ప్రతిపాదనల్ని పరిశీలిస్తోంది. మరో వారం, పది రోజుల్లో ప్రమోషన్లు దక్కినవారికి పోస్టింగులు ఇస్తారు. వైద్యారోగ్య శాఖ అడ్మినిస్ట్రేషన్ వింగ్‌లో ఏడుగురు డిప్యూటీ డైరెక్టర్లకు ప్రమోషన్లు దక్కాయి. వారిని జాయింట్ డైరెక్టర్లుగా నియమించారు.. శాఖాపరమైన పదోన్నతుల కమిటీ సిఫారసు మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. ప్రమోషన్లు దక్కిన వారిలో బి రాజశేఖర్‌రెడ్డి (జీజీహెచ్- శ్రీకాకు ళం), ఎం.మంజుల (డీపీహెచ్- విజయవాడ), కె.శ్యామల, డి.ప్రకాశరావు (ఎన్‌హెచ్ఎం-మంగళగిరి), వి.వి.శేషారెడ్డి (ఎన్‌యూహెచ్ఎం-మంగళగిరి), కె.అప్పారావు (ఎన్టీఆర్ వైద్యసేవ-మంగళగిరి), జి.శ్రీనివాసులు (ఆర్‌డీఎంహెచ్ ఎస్- గుంటూరు)లు ఉన్నారు. డ్రగ్ కంట్రోల్ వింగ్‌లో అసిస్టెంట్ డైరెక్టర్ల నుంచి డిప్యూటీ డైరెక్టర్లుగా ప్రభుత్వం ప్రమోషన్లు ఇచ్చింది.

## 30 రోజుల్లో కచ్చితంగా రిజిస్ట్రేషన్ చేసుకోండి

ఏపీ: స్థిరాస్తి వ్యాపారం చేసేవారు, ఏజెంట్లు తప్పనిసరిగా ఏపీరెరా (ఆంధ్రప్రదేశ్ స్థిరాస్తి వ్యాపార ప్రాధికార సంస్థ)లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రెరా ఛైర్మన్, పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్ సురేష్ కుమార్ తెలిపారు. 30 రోజుల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రెరా చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం రిజిస్ట్రేషన్ తప్పనిసరి అన్నారు. రెరా చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి కాబట్టి స్థిరాస్తి వ్యాపారం చేసేవారు, ఏజెంట్లు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఇప్పటివరకు కేవలం 248 మంది ఏజెంట్లు మాత్రమే తమ వివరాలు నమోదు చేసుకున్నారని.. మిగిలిన వారు వెంటనే నమోదు చేసుకోవాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ చేసుకోకపోతే భారీ జరిమానాలు, వ్యాపార కార్యకలాపాలపై నిషేధం విధిస్తామని హెచ్చరిం చారు. రెరా అనుమతులు లేని ఏజెంట్ల ద్వారా ఇళ్లు, స్థలాలు కొనొద్దని ప్రజలకు సూచించారు. ఇలాంటి లావాదేవీలకు రెరా చట్టం వర్తించదన్నారు. ఒకవేళ రిజిస్ట్రేషన్ విషయంలో ఏవైనా సందేహాలు ఉంటే.. రెరా కార్యాలయం లోని హెల్ప్‌లైన్ నంబరు 63049 06011కు కాల్ చేసి సంప్రదించాలని సూచించారు. ఈ నంబర్ ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5:30 వరకు అందుబాటులో ఉంటుందన్నారు.



# ఎటూ తేల్చుకోలేకపోతోన్న మేకర్స్...

మెగాస్టార్ చిరంజీవి నటిస్తోన్న సోషియో ఫాంటసీ ఎంటర్‌టైనర్ 'విశ్వంభర' రిలీజ్‌పై ఇంకా స్పష్టత రాలేదు. తొలుత మే, తర్వాత జులై రిలీజ్ ప్లాన్ చేసినా, అది జరగలేదు. సెప్టెంబర్ 25న వస్తుందనే ప్రచారం జరిగినా, అదే రోజున 'ఓజీ', 'అఖండ 2' లాంటి భారీ సినిమాలు ఉండడంతో మేకర్స్ వెనక్కి తగ్గే సూచనలు కనిపిస్తున్నాయి. మరోవైపు వీఎఫ్ఎక్స్ పనులు ఆలస్యం అవుతుండటంతో డిసెంబర్‌లో విడుదల చేసే అవకాశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. అదే జరిగితే డిసెంబర్, జనవరిలో వరుస సినిమాలతో మెగా అభిమానులకు పండుగే అని టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి.

టాలీవుడ్‌లో ఇప్పుడు కుర్ర హీరోల కంటే పెద్ద హీరోలే దూకుడు మీదున్నారు. ఒక్కొక్కరు రెండు మూడు ప్రాజెక్టులు చేతిలో పెట్టుకుని బాక్సాఫీస్ వేటకి సిద్ధమవుతున్నారు. ఈ కోవలోనే మెగాస్టార్ చిరంజీవి కూడా ప్రస్తుతం రెండు ప్రాజెక్టుల్లో నటిస్తుండగా శ్రీకాంత్ ఓదెలతో ఒకటి, బాబీతో మరొక ప్రాజెక్ట్‌కి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చేశారు. ప్రస్తుతం మెగా ఫ్యాన్స్ దృష్టంగా ' విశ్వంభర 'పైనే ఉంది. వశిష్ఠ డైరెక్షన్లో తెరకెక్కుతోన్న ఈ సోషియో ఫాంటసీ మూవీలో త్రిష, ఆషికా రంగనాథ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు.

తెలుగు తెరపై మునుపెన్నడూ చూడని సరికొత్త లోకాన్ని ప్రేక్షకులకి పరిచయం చేసేందుకు మెగాస్టార్ చిరంజీవి రెడీ అవుతున్నారు. ఈ విశ్వంలో 14 లోకాలు ఉండగా.. వాటిపైన ఉండే 15వ లోకమైన విశ్వంభరలో ఉండే హీరోయిన్ కోసం హీరో చేసే పోరాట సమాహారమే 'విశ్వంభర' కథని డైరెక్టర్ వశిష్ఠ కొద్దిరోజుల క్రితమే రివీల్ చేశారు. దీంతో ఫ్యాన్స్‌తో పాటు సగటు సినీ ప్రేక్షకులకి సైతం ఈ చిత్రంపై అంచనాలు పెరిగిపోయాయి.

మొన్న సంక్రాంతికే విడుదల కావాల్సిన ఈ మూవీ షూటింగ్ పూర్తికాకపోవడం, వీఎఫ్ఎక్స్ పనుల ఆలస్యంతో రేసు నుంచి తప్పుకుంది. టీజర్‌లో గ్రాఫిక్స్‌పై తీవ్ర విమర్శలు రావడంతో మేకర్స్ దానిపై ఫోకస్ పెట్టారు. వీఎఫ్ఎక్స్ వర్క్ కోసమే ఏకంగా రూ.75 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు టాక్. గతవారమే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. ఇందేలో ఫ్యాన్స్‌కి కిక్కిచ్చేలా ఐటెమ్ సాంగ్ పెడుతుండగా.. దానికోసం నాగిని భామ మౌనిరాయ్‌తో కలిసి చిరంజీవి స్టెప్పులే శారు. షూటింగ్ పూర్తయినా 'విశ్వంభర'ని ఎప్పుడు రిలీజ్ చేసేది మాత్రం మేకర్స్ ఇంకా చెప్పలేకపోతున్నారు. తొలుత మే, జులై అంటూ ప్రచారం జరిగినా ఆ నెలలు దాటిపోయాయి. ఆగస్టులో కూలీ, వార్ 2 వంటి పెద్ద సినిమాలు ఉండటంతో రిలీజ్ కష్టమే. సెప్టెంబర్ 25న రిలీజ్ చేస్తారని ప్రచారం జరిగినా అదికూడా కష్టంగానే కనిపిస్తోంది. ఎందుకంటే ఆ రోజు ఓజీ, అఖండ 2 చిత్రాలు పోటీపడుతున్నాయి. ఆ రెండింటి మధ్యలో దూరితే మొదటికే మోసం వస్తుందని మేకర్స్ ఆలోచనలో పడ్డారు.

మరోవైపు వీఎఫ్ఎక్స్ పనులు సెప్టెంబర్‌లోగా పూర్తికావడం కష్టంగా ఉందట. అలాంటప్పుడు కాస్త లేటైనా మంచి ఔట్‌పుట్ అందించాలన్న ఉద్దేశంగా 'విశ్వంభర' మేకర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం నడుస్తోన్న టాక్ ప్రకారం డిసెంబర్‌లో ఈ మూవీని తీసుకొచ్చే అవకాశాలున్నా యంటున్నారు. అదే నిజమైతే డిసెంబర్, జనవరి నెలల్లో బ్యాక్ టు బ్యాక్ చిత్రాలతో చిరంజీవి సినీ ప్రేక్షకుల్ని అలరించడం ఖాయం. అనిల్ రావిపూడి, చిరంజీవి కాంబినేషన్లో వస్తోన్న మెగా 157 మూవీ సంక్రాంతికి రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. మరోవైపు డిసెంబర్ 5న రావాల్సిన 'ది రాజా సాబ్' మూవీ సంక్రాంతికి షిఫ్ట్ కానున్నట్లు ప్రచారం జరుగుతోంది.



# ఛాన్స్ అడిగితే కుదరదు అన్నారు..

ప్రముఖ దర్శకుడు శేఖర్ కమ్ముల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు షేర్ చేసుకున్నారు. "ఫిల్మ్ మేకింగ్ కోర్సు చేస్తున్న సమయంలో ఇండియాకు వచ్చినప్పుడు 'నిన్నే పెళ్లాడతా' సినిమా చూసి కృష్ణవంశీ గారితో పనిచేయాలని కోరుకున్నాను. అప్పుడు ఆయన 'సింధూరం' తీస్తున్నారు. సెట్స్‌కి వెళ్లి అడిగితే ఇప్పటికే 30 శాతం షూటింగ్ పూర్తయిందని, ఇప్పుడు కొత్తవారిని తీసుకోలేమని రిజెక్ట్ చేశారు. ఆయన అలా ఎందుకు అన్నారో నేను డైరెక్టర్ అయిన తర్వాతే తెలిసింది' అని తెలిపారు.

టాలీవుడ్ సెన్సిబుల్ డైరెక్టర్‌గా పేరొందిన శేఖర్ కమ్ముల ఇటీవల ' కుబేర 'తో మంచి హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. సున్నితమైన ప్రేమకథలను భావోద్వేగంతో ప్రేక్షకుల్ని కట్టిపడేసేలా తెరకెక్కించే దిట్ట అయిన శేఖర్ కమ్ముల తొలిసారి తన శైలికి భిన్నంగా ఈ చిత్రాన్ని తీసి ప్రేక్షకుల్ని మెప్పించారు. ధనుష్, అక్కినేని నాగార్జున, రష్మిక నటన ఈ చిత్రానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఆనంద్, హ్యాపీడేస్, గోదావరి, లీడర్, లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్, ఫిదా, లవ్‌స్టోరీ, కుబేర.. చిత్రాలతో తెలుగు సినీ పరిశ్రమలో తనకంటూ స్పెషల్ ఇమేజ్ సొంతం చేసుకున్న శేఖర్ కమ్ములని ఇండస్ట్రీకి వచ్చిన కొత్తలో క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీ రిజెక్ట్ చేశారంట. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా షేర్ చేసుకున్నారు. తన సినిమాల రిలీజ్ టైమ్‌లో తప్ప పెద్దగా మీడియా ముందుకు రాని శేఖర్ కమ్ముల తాజాగా ఓ ఛానల్ కార్యక్రమంలో పాల్గొని ఎన్నో విషయాలను పంచుకున్నారు.

'అమెరికాలో ఫిల్మ్ మేకింగ్ కోర్సు చేసే సమయంలో ఓసారి ఇండియాకి వచ్చా. అప్పుడే 'నిన్నే పెళ్లాడతా' సినిమా రిలీజ్ అయింది. ఆ మూవీ చూసి కృష్ణవంశీ భలే తీశాడు అనిపించి ఆయన దగ్గర పనిచేయాలనుకున్నారు. అప్పుడు ఆయన ' సింధూరం ' తీస్తున్నారు. షూటింగ్ జరుగుతున్నప్పుడు సెట్స్‌కి వెళ్లి ఆయన్ని కలిశాను. నా వివరాలన్నీ చెప్పి అసిస్టెంట్ డైరెక్టర్‌గా అవకాశం ఇవ్వమని అడిగాను. 'ఇప్పటికే 30శాతం షూటింగ్ పూర్తయింది. అసిస్టెంట్ డైరెక్టర్లుగా చాలామంది పనిచేస్తున్నారు. నిన్ను జాయిన్ చేసుకోవడం కష్టం' అని చెప్పి ఆయన రిజెక్ట్ చేశారు. సినిమా షూటింగ్ మధ్యలో కొత్త వారిని తీసుకోవాల్సి వస్తే ఎంత గందరగోళంగా ఉంటుందో నేను డైరెక్టర్ అయ్యాక ఆ విషయం నాకు అర్థమైంది. కృష్ణవంశీ గారితో పనిచేసే అవకాశం నాకు రాకపోయినా ఆయనతో అనుబంధం మాత్రం ఏర్పడింది. ఆయన వర్కింగ్ స్టైల్ నాకు నచ్చుతుంది. నేను తీసే ప్రతి సినిమా ముందుగా ఆయనకే చూపిస్తుంటా' అని తెలిపారు శేఖర్ కమ్ముల.

తాను సినిమాల్లోకి రావడానికి ముఖ్య కారణం చిరంజీవి అని గతంలో ఎన్నోసార్లు చెప్పిన శేఖర్ కమ్ముల.. మరోసారి ఆ విషయాన్ని స్పష్టం చేశారు. 'నాది సినీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న ఫ్యామిలీ కాదు. నాకు చిన్నప్పటి నుంచి సినిమాలంటే పెద్దగా ఇష్టం ఉండేది కాదు. కాలేజీ రోజుల్లో చిరంజీవి షూటింగ్ జరుగుతుంటే వెళ్లి చూశాను. అక్కడ కొన్ని వేల మంది ఉంటే చిరంజీవి నన్ను పిలిచి మాట్లాడారు. ఆలస్యం చేయకుండా ఆయన్నుంచి ఆటోగ్రాఫ్ తీసుకున్నాను. ఆ ప్రభావంతో సినిమాల్లోకి రావాలని నిర్ణయించుకుని అమెరికాకి వెళ్లి ఫిల్మ్ మేకింగ్ కోర్సు చేసి డైరెక్టర్ అయ్యారు. నేను తీసిన సినిమాల్లో 'లీడర్' అంటే మా నాన్నకి చాలా ఇష్టం. నేను కొడుకుగా పుట్టినందుకు ఆ సమయంలో ఆయన గర్వంగా ఫీలయ్యారు. దానికి కచ్చితంగా సీక్వెల్ తీస్తా' అని చెప్పుకొచ్చారు.

# సోషల్ మీడియాలో పనికిమాలినోళ్లు ఎక్కువయ్యారు



సోషల్‌మీడియాలో జరుగుతున్న ట్రోలింగ్ పట్ల నటి రకుల్ ప్రీత్ సింగ్ తీవ్ర స్థాయిలో స్పందించింది. మన దేశంలో చాలామందికి పనీపాటా లేక ఇతరుల జీవితం మీద పిచ్చిపిచ్చిగా కామెంట్లు చేయడమే అలవాటైంది. ట్రోలింగ్ తప్ప వారికి ఇంకేమీ పని ఉండదు" అంటూ రకుల్ పేర్కొంది. ఆమె వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. రకుల్ మాటలతో సెలబ్రెటీలు ఎదుర్కొంటున్న మానసిక వేదనకి అద్దం పడుతోందని నెటిజన్లు అంటున్నారు. సోషల్‌మీడియా స్వేచ్ఛను దుర్వినియోగం చేయకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉందని సూచిస్తున్నారు. రకుల్ ప్రీత్ సింగ్... తెలుగు ప్రేక్షకులకి పరిచయం అక్కర్లేని పేరు. 'కెరటం' మూవీలో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్'తో హిట్టు అందుకున్న ఈ పంజాబీ భామ.. లౌక్యం, పండగ చేస్కో, బ్రూస్‌లీ, నాన్నకు ప్రేమతో, సరైనోడు, ధ్రువ చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల్ని అలరించింది. ఆ తర్వాత ఆమె చేసిన స్పైడర్, మన్మధుడు, చెక్ చిత్రాలు డిజాస్టర్లు కావడంతో తెలుగు మేకర్స్ ఆమెను పట్టించుకోవడం మానేశారు. ఆ తర్వాత బాలీవుడ్ కి వెళ్లినా ఆమె జాతకం మారలేదు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానీతో ప్రేమలో పడి పెద్దల అంగీకారంతో వివాహ బంధంలోకి అడుగుపెట్టింది. ప్రస్తుతం చేతిలో పెద్దగా సినిమాలు లేకపోయినా సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉంటూ ఫ్యాన్స్‌ని అలరిస్తూనే ఉంటుంది రకుల్. సోషల్‌మీడియాలో ఏదైనా టాపిక్‌గా డిస్కషన్, ట్రోలింగ్ జరుగుతుంటే వాటిపై తన అభిప్రాయాల్ని నిర్మొహమాటంగా చెప్పేస్తుంటుంది రకుల్. ఒక్కోసారి ఆమె చేసే కామెంట్స్ తెగ వైరల్ అవుతుంటాయి. సెలబ్రెటీలపై సోషల్‌మీడియాలో తరుచూ ట్రోలింగ్ జరుగుతుండటం కామన్‌గా మారిపోయిన సంగతి తెలిసిందే. వీటిని కొందరు సెలబ్రెటీలు పట్టించుకోవడం మానేస్తుంటే.. మరికొందరేమో చాలా ఫీలవుతుంటారు. ఇదే విషయమై రకుల్ తాజాగా షాకింగ్ కామెంట్స్ చేసింది. అందరికీ స్మార్ట్‌ఫోన్లు ఉండటం, డేటా ప్యాక్‌లు సరసమైన ధరల్లో ఉండటంతో ప్రతి ఒక్కరూ సోషల్‌మీడియాని వాడుతున్నారు. అయితే దురదృష్టవశాత్తూ మనదేశంలో చాలామందికి ఎలాంటి పనీపాటా ఉండదు. అందువల్ల ఇతరుల జీవితాల్లోకి తొంగిచూడటం, పిచ్చిపిచ్చి కామెంట్లు చేయడం అలవాటుగా మారిపోయింది. ఇతరులని ట్రోల్ చేయడం తప్ప వారికి ఇంకేమీ పని ఉండదు' అంటూ రకుల్‌ప్రీత్ సింగ్ సంచలన వ్యాఖ్యలు చేసింది. ఆమె మాటలని చాలామంది సమర్థిస్తున్నారు. సోషల్‌మీడియాలో జరిగే ట్రోలింగ్ వల్ల సెలబ్రెటీలు ఎంత ఆవేదనకు గురవుతున్నారో రకుల్ వ్యాఖ్యలు అద్దం పడుతున్నాయని అంటున్నారు. గతంలో నటి అవనీత్ కౌర్ పోస్టుకి విరాట్ కోహ్లి లైక్ కొట్టడంపై జరిగిన రచ్చకి సంబంధించి రకుల్ ప్రీత్ సింగ్ ఘాటుగా స్పందించింది. 'కోహ్లి లైక్ కొట్టాక అవ్‌నీత్ కౌర్ ఇన్‌స్టా అకౌంట్‌కి 2 మిలియన ఫాలోవర్లు పెరిగారట. ఇది చాలా బాధ కలిగించే విషయం. మనం ఎంత ఖాళీగా ఉన్నామో ఇలాంటి సంఘటనల వల్ల తెలుస్తుంది. అసలు కోహ్లి కావాలని లైక్ కొట్టాడా.. పొరపాటున జరిగిందా అన్నది ఆలోచించకుండా ఆమె అకౌంట్‌ని ఫాలో అయిపోయారు. జనాలు సోషల్‌మీడియా చూస్తూ సమయాన్ని ఎలా వృథా చేస్తున్నారో ఇలాంటి సంఘటన వల్ల తెలుస్తుంది' అంటూ నెటిజన్లకు చురకలు అంటించింది రకుల్ ప్రీత్ సింగ్.



# హీరో, డైరెక్టర్ మధ్య ఈగో క్లాష్..

దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న 'కాంత' చిత్రం 1950ల మద్రాస్ నేపథ్యంలో తెరకెక్కుతోంది. భాగ్యశ్రీ హీరోయిన్ గా నటిస్తుండగా, సముద్రఖని కీలక పాత్రలో కనిపించనున్నారు. దర్శకుడు సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను రానా దగ్గుబాటితో కలిసి దుల్కర్ నిర్మిస్తున్నారు. సెప్టెంబర్ 12న పాన్ ఇండియా స్థాయిలో విడుదల కానుంది. దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కాంత'. భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాలో దర్శక నటుడు సముద్రఖని కీలక పాత్ర పోషించారు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో ఈ పీరియాడికల్ మూవీ తెరకెక్కుతోంది. దుల్కర్‌తో కలిసి హీరో రానా దగ్గుబాటి, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఇప్పటికే రిలీజైన హీరో హీరోయిన్ల ఫస్ట్ లుక్ పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వచ్చింది. సోమవారం(జులై 28) దుల్కర్ పుట్టినరోజు సందర్భంగా టీజర్ ను రిలీజ్ చేశారు. 1950ల మద్రాస్ బ్యాక్ డ్రాప్ లో 'కాంత' సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. రియల్ లైఫ్ లో పోషించిన హీరో హీరోయిన్ పాత్రల్లోనే దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే కనిపిస్తున్నారు. దర్శక రచయిత పాత్రను సముద్రఖని పోషించారు. 'శాంత' అనే పేరుతో రూపొందిస్తున్న సినిమా విషయంలో డైరెక్టర్, హీరోకి మధ్య ఈగో క్లాష్ నేపథ్యంలో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్టు టీజర్ చూస్తే అర్థమవుతోంది. సెప్టెంబరు 12న ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.



# పులిని చూసి నక్క వాతలు..

కన్నప్ప చిత్రంపై మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు తమ్మారెడ్డి భరద్వాజ. పులిని చూసిన వాతలు పెట్టుకున్నట్లు బాహుబలి, ఆర్ఆర్ఆర్ చిత్రాలను చూసి అందరూ అలాంటి సినిమాలే తీయాలని అనుకుని నష్టపోతున్నారు. 'కన్నప్ప'లో భక్త భావం పక్కదారి పట్టి ఇతర విషయలు డామినేట్ చేసేశాయన్నారు. శివపార్వతులని చూస్తే వెకిలిగా ఉన్నారని మండిపడ్డారు. వాళ్లకి ఇచ్చిన రెమ్యునరేషన్ బొక్క అని మోహన్‌బాబుకి కాల్ చేసి చెప్పానన్నారు. ఆయన కామెంట్లు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.

మంచు విష్ణు ప్రధాన పాత్రధారిగా స్వీయ నిర్మాణంలో తెరకెక్కిన ' కన్నప్ప ' గత నెలలో రిలీజై బాక్సాఫీస్ దగ్గర నిరాశ పరిచిన సంగతి తెలిసిందే. ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ కీలక పాత్రలో నటించడం, మోహన్‌లాల్, శరత్‌కుమార్, మోహన్‌బాబు , అక్షయ్ కుమార్, కాజల్ అగర్వాల్ నటించడంతో దీనిపై భారీ అంచనాలున్నాయి. అయితే తొలిరోజు ఫర్వాలేదనిపించిన ఈ చిత్రం ఆ తర్వాత పూర్తిగా నిరాశపరిచి ఫ్లాప్‌గా నిలిచింది. తాజాగా ఈ చిత్రంపై దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ కీలక వ్యాఖ్యలు చేశారు. 'కన్నప్ప' చిత్రంలో భక్తిభావం మిస్ అయిందని, నానా రకాల క్యారెక్టర్లు దూర్చేసి కథని పక్కదారి పట్టించడంతోనే ప్రేక్షకులు తిరస్కరించారని అన్నారు.

'కన్నప్ప' సినిమాని నేను ఎనిమిదో రోజున చూసి తొమ్మిదో రోజున దాని గురించి మాట్లాడాను. అప్పటికే సినిమా పని అయిపోయింది. నేను వెళ్లినప్పుడు కూడా థియేటర్లో పెద్దగా జనాలు లేరు. అందుకే వాళ్లు చేసిన తప్పుల్ని ధైర్యంగా చెప్పాను. అప్పుడు కూడా చెప్పకపోతే వాళ్ల తప్పులు ఎలా తెలుసుకుంటారు. విష్ణుతో పాటు మోహన్‌బాబుకి కూడా ఫోన్ చేసి సినిమాలో చేసిన తప్పుల్ని చెప్పాను. మీరు కొన్ని తప్పులు చేయకపోయి ఉంటే సినిమా బ్రహ్మాండంగా ఆడేదని చెప్పాను. కలెక్షన్లు సరిగ్గా రాకపోయినా ఆ సినిమాని నేను ఫ్లాఫ్ అనను. బిలో యావరేజ్ అనే అంటాను. ప్రభాస్ లాంటి స్టార్ హీరో డేట్లు ఇచ్చినప్పుడు దాన్ని నిలబెట్టుకుని ఉంటే సెన్సేషనల్ హిట్ అయ్యేది. సినిమా బాగా తీయడం వేరు.. కంటెంట్‌ని చంపుకోవడం వేరు. పులిని చూసి వాత పెట్టుకున్నట్లు బాహుబలి, ఆర్ఆర్ఆర్ సినిమాల్ని చూసి అలాగే తీయాలంటే సాధ్యం కాదు. శ్రీకాళహస్తి మహత్యం, కన్నప్ప కథలకు సంబంధించి అన్ని భాషల్లో కలిపి పదికి పైగా సినిమాలు తీస్తే అన్నీ హిట్టయ్యాయి. దానికున్న కంటెంట్ అలాంటిది. కానీ 'కన్నప్ప' ఎందుకు ఫ్లాప్ అయ్యిందన్నది వారు ఆలోచించుకోవాలి.

'కన్నప్ప'లో భక్తిభావం కనిపించలేదు. శివుడు పార్వతి పాత్రధారులు అస్సలు సెట్ కాలేదు. తెరపై చూస్తుంటే వాళ్లిద్దరు వెకిలిగా కనిపించారు. ఈ విషయాన్ని విష్ణు, మోహన్‌బాబుకి నేను డైరెక్ట్‌గా ఫోన్ చేసి చెప్పాను. మీరు పట్టించుకుని ఉంటే సినిమా ఇలా ఉండేది కాదని మోహన్‌బాబుతో అన్నాను. ప్రభాస్ క్యారెక్టర్ చాలా బాగా డిజైన్ చేశారు. శివుడు సరిగ్గా లేనప్పుడు ఇక భక్తి ఎక్కడి నుంచి వస్తుంది. శివ పార్వతుల కింద ఎవరో అనామకుల్ని పెట్టినా బాగుండేది. స్టార్లు అని తీసుకొచ్చారు. అంతా వేస్ట్ అయింది. వాళ్లకిచ్చిన రెమ్యునరేషన్ బొక్క. సినిమా బాగుందో లేదో బయటికి చెప్పకపోతే మరోసారి వేరొకరు ఇలాంటి సినిమాలు తీస్తారు. రాఘవేంద్రరావు, బాలకృష్ణ కలిసి తీసిన 'పాండురంగ మహత్యం' కూడా ఇలాగే తేడా కొట్టేసింది. పాత సినిమాకి, దానికి చాలా తేడా ఉంది. అందులో భక్తి కనిపించలేదు. ఇష్టం వచ్చినట్లు కథలో మార్పులు చేసేస్తే ప్రేక్షకులు చూడరు. అనుభూతి రావాలి, రోమాలు నిక్కబొడుచుకోవాలి. కామన్ ఆడియన్‌ని మెప్పించేలా ఎమోషన్ క్రియేట్ చేయాలి. అప్పుడే భక్తి సినిమాలు హిట్ అవుతాయి. 'అన్నమయ్య' సినిమాలో వంద తప్పులున్నాయి. కానీ అందులో వచ్చే సీన్స్ గానీ, ఎమోషన్స్ గానీ ప్రేక్షకుల్ని ఆకట్టుకున్నాయి. సినిమా ఆఖరున 15 నిమిషాలు భక్తిని పీక్స్‌కి తీసుకెళ్లిపోయారు. అందుకే ఆ సినిమా ప్రేక్షకుల్ని అంతలా ఆకట్టుకుంది' అని చెప్పుకొచ్చారు తమ్మారెడ్డి భరద్వాజ.

# కాంబో రిపీట్



2023లో బాబీ డైరెక్షన్‌లో వచ్చిన 'వాల్తేరు వీరయ్య ' సినిమాతో హిట్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి మరోసారి ఆయనతో సినిమా చేసేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. మొన్న సంక్రాంతికి నందమూరి బాలకృష్ణతో 'డాకు మహరాజ్ 'తో హిట్టు కొట్టిన బాబీకి మరోసారి మెగాస్టార్‌తో సినిమా తీసే అవకాశం రావడం బంపరాఫర్ అనే చెప్పాలి. ఈ సినిమాని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా సెప్టెంబర్ నుంచి సెట్స్ మీదికి వెళ్లనున్నట్లు సమాచారం మెగాస్టార్ చిరంజీవి బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో దూకుడు మీదున్నారు. ప్రస్తుతం వశిష్ఠ డైరెక్షన్లో 'విశ్వంభర' చేస్తూనే అనిల్ రావిపూడితో మరో మూవీలో నటిస్తున్నారు. 'విశ్వంభర' షూటింగ్ ఇటీవలే పూర్తికాగా.. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది. అటు అనిల్ రావిపూడి జెట్ స్పీడుతో సినిమాని తెరకెక్కిస్తున్నాడు. ఇందులో లేడీ సూపర్‌స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తోంది. 'విశ్వంభర' రిలీజ్‌పై ఇంకా క్లారిటీ లేకపోగా.. అనిల్ రావిపూడి మూవీ మాత్రం సంక్రాంతికి రానున్నట్లు గతంలోనే మేకర్స్ ప్రకటించారు. అయితే ఈ రెండు సినిమాల తర్వాత చిరంజీవి ఏ డైరెక్టర్‌తో చేస్తారన్నది ఆసక్తికరంగా మారింది. నాని నిర్మాతగా శ్రీకాంత్ ఓదెల డైరెక్షన్లో ఓ సినిమా చేయనున్నట్లు అనౌన్స్‌మెంట్ వచ్చినా ఆ ప్రాజెక్టులో కదలిక కనిపించడం లేదు.

అయితే తాజాగా వినిపిస్తోన్న సమాచారం ప్రకారం.. యంగ్ డైరెక్టర్ బాబీకి మరో ఛాన్స్ ఇచ్చారట మెగాస్టార్. బాబీ డైరెక్షన్లో చిరంజీవి నటించిన ' వాల్తేరు వీరయ్య ' సినిమా 2023 సంక్రాంతికి రిలీజై ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఫ్లాపుల్లో ఉన్న చిరంజీవికి ఆ మూవీ మంచి బ్రేక్ ఇచ్చింది. అందులో మాస్ మహరాజ్ రవితేజ కీలకపాత్రలో కనిపించగా.. ఇద్దరు స్టార్ హీరోలని బాబీ చక్కగా హ్యాండిల్ చేసిన విధానం ప్రేక్షకుల్ని ఆకట్టుకుంది. అలాగే చిరంజీవిలో ఉండే ఫన్‌ని బాగా వాడుకున్నాడు. మెగా ఫ్యాన్స్ అయితే వింటేజ్ చిరుని చూపించారని సంబరపడిపోయారు. ఆ ఏడాది సంక్రాంతి బరిలో బాలకృష్ణ 'వీరసింహారెడ్డి'లో పోటీని తట్టుకుని విజయం సాధించడమే కాకుండా నిర్మాతకు లాభాలు తెచ్చిపెట్టింది.

తాజాగా బాబీతో చేసేందుకు మెగాస్టార్ చిరంజీవి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారట. ప్రస్తుతం చేతిలో ఉన్న రెండు ప్రాజెక్టులు పూర్తికాగానే ఆ సినిమా సెట్స్ మీదికి వెళ్లనుందట. మైత్రీ మూవీ మేకర్స్ దీన్ని నిర్మించనున్నట్లు టాక్. ఈ ఏడాది సంక్రాంతికి నందమూరి బాలకృష్ణతో 'డాకు మహరాజ్' వంటి బ్లాక్‌బస్టర్ అందుకున్న బాబీ.. మెగాస్టార్‌తో మరోసారి అవకాశం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నాడు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ పనులు మొదలుకాగా.. సెప్టెంబర్ నుంచి సెట్స్ మీదకి వెళ్లనుందని టాక్. మరోవైపు 'దసరా' దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతో చిరంజీవి ఓ సినిమా చేయనున్నట్లు ప్రకటన వచ్చిన సంగతి తెలిసిందే. ఈ చిత్రానికి హీరో నాని నిర్మించనున్నారు. అయితే శ్రీకాంత్ ప్రస్తుతం నానితో 'ది ప్యారడైజ్' చిత్రీకరణలో బిజీగా ఉన్నారు. ఆ షూటింగ్ పూర్తయ్యాకే ఆయన చిరంజీవితో ప్రాజెక్టు మొదలుపెట్టాలని ఆలోచిస్తున్నారట. అయితే ప్రస్తుతం తన చేతిలో ఉన్న రెండు ప్రాజెక్టులు ముగింపు దశకు రావడంతో గ్యాప్ లేకుండా బాబీతో సినిమా చేసేందుకు చిరంజీవి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారంట. ఈ మూవీ తర్వాత శ్రీకాంత్ ఓదెలతో ప్రాజెక్ట్ స్టార్ట్ కానున్నట్లు తెలుస్తోంది.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,